27 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 233 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు
### ముర్ము, మోడీల సందేశం

**న్యూఢిల్లీ,జనవరి26 వెలుతురు:**
భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో



## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో
# పెరిగిన ఇమేజ్



- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్,జనవరి26 వెలుతురు :**
భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం



## అంబరాన్నింటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ,జనవరి26 వెలుతురు:**
దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో





## అక్రిడిటేషన్ జివో సవరణ

- సవరణ జీవో నెంబర్ 103 జారీ




**హైదరాబాద్,జనవరి26 వెలుతురు:**
ప్రభుత్వం జారీచేసిన అక్రిడిటేషన్ల జీవోపై జర్నలిస్టుల నుంచి ఆందోళన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిద్దుబాటుకు పూనుకుంది. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ జీవో నెంబర్ 103 పై తెలంగాణ యూనియన్ ఆఫ్




## జాతీయ విపత్తులో 'ఆపద మిత్ర'ల
# భాగస్వామ్యం కీలకం

- 'ఆపద మిత్ర' వలంటీర్ల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ వెలుతురు జనవరి 26 :**
విపత్తులు ఏర్పడే సమయంలో ప్రజల చురుకైన భాగస్వామ్యం, ముందస్తు సంసిద్ధత, సమన్వయం ఎంతో కీలకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు.

## ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

- పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ,
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రెండు పడకల గదుల పథకం అమలు
- దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,



**మహబూబాబాద్ జిల్లా వెలుతురు జనవరి 26:**
దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతులకు సంబంధించి రైతు బీమా, రైతు భరోసా, వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా దాదాపు మూడు కోట్ల వ్యయంతో సోమవారం రోజున మరిపెడ డివిజన్ నందు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం



## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్

**హైదరాబాద్,జనవరి26 వెలుతురు:**
స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి,
- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు,
- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,జనవరి26 వెలుతురు:**
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్.




## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



**హైదరాబాద్,జనవరి26 వెలుతురు:**
రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ
# పునరంకితం కావాలి

- సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి
- గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



## జూబ్లీహిల్స్ అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం

- జూబ్లీహిల్స్‌లో సర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జనవరి26( వెలుతురు):**
నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ



## స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా
# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

- 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం అడుగులు
- సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోంది
- ప్రజలకు మరితం చేరువగా ప్రభుత్వ సేవలు
- సామాజి పెన్షన్లు, 3 సిటిండర్లతో పేదలకు అండ
- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి
- అమరావతి గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్

**అమరావతి,జనవరి26 వెలుతురు:**
స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వెల్లడించారు. 10 సూత్రాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.. జీరో పావర్టీ, ఎన్టీఆర్ భరోసా ద్వారా పెన్షన్ అందించి పేదలకు అండగా ఏపీ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికత పాలన కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. సేవలను వేగవంతంగా, జీవనాన్ని సులభంగా, పరిపాలనను మరింత తెలివైనదిగా మార్చుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కార్యక్రమం వెనుక



వెలుతురు

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ జివో సవరణ

వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ గతంలో తీసుకువచ్చిన 252 జీవో పై టీయూడబ్ల్యూజే చేసిన పోరాట ఫలితంగా జర్నలిస్టు సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవరణ జీవో తేవడం, అందులో ప్రధానంగా అందరి జర్నలిస్టుల మాదిరిగానే డెస్క్ జర్నలిస్ట్ సైతం అక్రిడిటేషన్ కార్డులే జారీచేస్తామని చేస్తున్నారని స్పష్టం చేయడం ముదావహం అన్నారు. మండల స్థాయిలో లక్షన్నరకు పైగా జనాభా ఉన్నచోట అదనపు కార్డులు ఇస్తామని పేర్కొనడంతోపాటు కల్చరల్, స్పోర్ట్స్, సినిమా జర్నలిస్టులకు సైతం ప్రత్యేకంగా కార్డులు జారీ చేస్తానని ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జీవో మారడం టీయూడబ్ల్యూజే సాధించిన విజయమని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో వచ్చిన 239 జీవో ప్రకారం వచ్చినన్ని అక్రిడేషన్ కార్డులు ఈ సవరణ జీవో అనంతరం కూడా ఆ స్థాయిలో రావడంలేదని విషయం తేటతెల్లమైందన్నారు.

## ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభకాంక్షలు

దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత

అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు .

# స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి

ఉన్న ప్రధాన లక్ష్యం ఒక్కటే.. సేవల అందించడం మెరుగుపరచడం, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 ఎల్పీజీ సిలెండర్లను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు. మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీ శక్తి పథకం ద్వారా అందిస్తోందని చెప్పారు. రూ.978 కోట్ల నిధులను ప్రధానమంత్రి స్వనిధి కోసం ఖర్చు చేశామని పేర్కొన్నారు. పది సూత్రాలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు. ఇక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో సామాజిక పెన్షన్లు అత్యంత కీలకమైనవని అభివర్ణించారు. ప్రతి నెలా 63 లక్షల మందికిపైగా ప్రజలకు సామాజిక పెన్షన్లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు గవర్నర్. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అలాగే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. నీటి భద్రత ప్రభుత్వ విధామని చెప్పారు. పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడంపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి కేంద్రీకరించిందని చెప్పారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌పై ఇతర రాష్ట్రాలకు ఇబ్బంది కలగకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. అందుకోసం పొలం పిలుస్తోంది, రైతన్న మీ కోసం, తదితర కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వివరించారు. నేటి గణతంత్ర వేడుక చరిత్రాత్మకమని అభివర్ణించారు. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మన రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా నిలిచిపోయిందని పేర్కొన్నారు. దాంతో రాజధాని నిర్మాణం సైతం ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆర్థిక విశ్వాసం దెబ్బతిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలే ? ప్రగతికి నిజమైన శిల్పులని అభివర్ణించారు. ప్రభుత్వ ప్రతి చర్య, ప్రతి సంస్కరణ, ప్రతి సమీక్ష ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతూ వృద్ధిని పునరుద్ధరించడానికే ఉద్దేశించబడిందని స్పష్టం చేశారు. ఈ ప్రయాణం సులభం కాదు.. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సామూహిక లక్ష్యంపై అపారమైన విశ్వాసం అవసరమయ్యాయన్నారు. ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని.. సంస్థలు తిరిగి బలపడుతున్నాయని.. ప్రజల విశ్వాసం మళ్లీ స్థాపితమవుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. పునరుద్ధరణ మార్పు ప్రయాణం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. ఈ దిశను మరింత స్పష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఈ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 కార్యాచరణను ఒక స్పష్టమైన దృష్టిలో స్థిరపరిచిందని చెప్పారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది నాటికి, బలమైన, సమగ్ర, ప్రపంచ స్థాయిలో పోటీతత్వం గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలనకు పది సూత్రాలు.. పేదరికం లేని సమాజం, యువగళం, జనాభా నిర్వహణ – మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, అగ్రి టెక్, మౌలిక సదుపాయాలు, ఇంధనం, బ్రాండ్ ఏపీ, స్వచ్ఛంధ్ర, స్మార్ట్ గవర్నెన్స్ లక్ష్యాలను జస్టిస్ అబ్దుల్ వివరించారు. ఈ పది మార్గదర్శక సూత్రాల ఆధారంగా సాధించిన పురోగతిని, రాష్ట్ర దిశను, గమ్యాన్ని నిర్వచిస్తున్న విజయాలను ప్రజల ముందుంచడం గర్వకారణమని గవర్నర్ అభివర్ణించారు.

అతి త్వరలోనే భారతదేశంలో తొలి క్వాంటం కంప్యూటర్‌ను అమరావతి క్వాంటం వ్యాలీలో ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట పరిసర ప్రాంతాల్లో స్పేస్ సిటీ ఏర్పాటు ద్వారా అంతరిక్ష సాంకేతిక స్టార్టప్‌లు, తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల అగ్రగామి కేంద్రంగా నిలబెడుతున్నామన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ కృత్రిమ మేధ , బ్లాక్ చెయిన్ సాంకేతికతలను సమన్వయం చేస్తూ, పాలనలో పారదర్శకతను సామర్థ్యాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ కోసం ఏఐ ఆధారిత వైద్య నిర్ధారణ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. వాట్సాప్‌లోనే 119 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. సర్టిఫికెట్లు పొందడం, సంక్షేమ పథకాల స్థితిని తెలుసుకోవడం, ఫిర్యాదులు నమోదు చేయటం తదితర అంశాలు ఇప్పుడు క్షణాల్లో సాధ్యమవుతున్నాయన్నారు. ఇప్పుడు పాలన ఒక మెసేజ్ దూరంలోనే ఉందని చమత్కరించారు. భారతదేశంలోనే డ్రోన్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని చెప్పారు. కర్నూలు జిల్లా ఓర్వకల్‌లో 300 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాలు.. ఏపీని దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్నింటిన గణతంత్ర వేడుకులు

వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

అందుకు నిదర్శనమని, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల నగదు, రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టి అందించడం జరుగుతుందన్నారు, ఈ నిర్మాణ పథకంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఇల్లు నిర్మాణం కోసం ఇతర అవసరాల వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, తొర్రూరు పట్టణంలో రెండు పడకల గదుల నిర్మాణం పూర్తి చేసుకున్న బ్లాకులను ఆయన సందర్శించారు సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందించాలని అందుకు హౌసింగ్ అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, మున్సిపల్ పట్టణ పరిధిలోసుమారు 15 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీలు, విస్తరణ తదితర పనుల ప్రారంభోత్సవం కోసం భూమి పూజ శంకుస్థాపనలు చేయడం జరిగిందని పట్టణాలు,గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తులో 'ఆపద మిత్ర'ల భాగస్వామ్యం కీలకం

అందులో భాగంగా 'ఆపద మిత్ర' వలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రసంశనీయమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బలమైన, ప్రజా కేంద్రిత విపత్తు ప్రతిస్పందన వ్యవస్థ నిర్మాణానికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విపత్తు ప్రమాద తగ్గింపు విషయంలోప్రధానమంత్రి ప్రతిపాదించిన పది అంశాల కార్యాచరణ (Ten`Point Agenda) ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్ కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో సోమవారం రోజున న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్ లో ఎన్డీఎంఏ ఆధ్వర్యలో నిర్వహించిన "ఆపద మిత్ర" వలంటీర్ల సంభాషణ కార్యక్రమంతోపాటు యువర్ ఫ్రెండ్ (మీ నేస్తం) కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యాంశాలు... 'ఆపద మిత్ర ' స్వచ్ఛంద సేవకులు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో దేశవ్యాప్తంగా నుండి హాజరైన 150 మంది ఆపదా మిత్ర్ స్వచ్ఛంద సేవకుల పాల్గొనడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంతోపాటు సమాజ ఆధారిత విపత్తు సంసిద్ధత ఎంత కీలకమో జాతీయ స్థాయిలో వెలుగులోకి తేవడం సంతోషంగా ఉంది. ఆపద మిత్ర స్వచ్ఛంద సేవకుల సేవలను గుర్తిస్తూ ఐదుగురు ఆపద మిత్ర వలంటీర్లతో రాష్ట్రపతి భేటీ కావడంతోపాటు గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA) ప్రత్యేక శకటం పాల్గొనడం ఆనందంగా ఉంది. శోధనరక్షణ, ప్రథమ చికిత్స, తరలింపు, సహాయక చర్యల్లో అవసరమైన నైపుణ్యాలతో సిద్ధంగా ఉండి, విపత్తు అనంతర కీలక తొలి గంటల్లో అధికారిక బలగాలు చేరకముందే ఆపద మిత్రలు ఎంతో మంది ప్రాణాలను రక్షించగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్షకు పైగా శిక్షణ పొందిన స్వచ్ఛంద సేవకులతో పాటు, చీూా, చీజజ, మై భారత్, భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ వంటి యువజన సంస్థల చురుకైన భాగస్వామ్యం ఉండటం ఆనందంగా ఉందన్నారు. జాతీయ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (NFSU) నేతృత్వంలో జాతీయ డిజిటల్ డేటా రిజిస్ట్రీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పటాకుల యూనిట్లు, ప్రధాన ప్రమాదకర పరిశ్రమలు, గనుల్లో పనిచేసే కార్మికుల డేటా సేకరణను సులభతరం చేసేలా మార్గదర్శకాలను రూపొందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంతకుముదు "మీ నేస్తం" (Your Friend) వలంటీర్లతో పరస్పర సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విపత్తు నిర్వహణకు సంబంధించిన ప్రదర్శనను వీక్షించారు. యువర్ ఫ్రెండ్ వాలంటీర్లకు డిజిటల్ సర్టిఫికెట్లు అందజేశారు. "డిజాస్టర్ విక్టిమ్ ఐడెంటిఫికేషన్ అండ్ మేనేజ్‌మెంట్" మార్గదర్శకాలను విడుదల చేయడంతో పాటు, సముదాయ ఆధారిత వాలంటీరిజం కోసం "యూర్ ఫ్రెండ్" మోడల్‌ను ఆవిష్కరించారు. వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, విజయాలను వివరించారు. విపత్తుల సమయంలో ప్రజల చురుకైన భాగస్వామ్యం, ముందస్తు సిద్ధత, సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై గంజాయి స్మగ్లర్ల దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 26:**
నిజామాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యపై గంజాయి స్మగ్లర్లు కారుతో తొక్కించి దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ ఘటనను తెలంగాణ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ఈ దాడి జరిగినప్పుడు ఖనిజామాబాద్ సిఐ స్వప్న అక్కడే ఉండీ ధైర్యంగా ఎదుర్కొన్నందుకు అభినందిస్తున్నాము. ఈ సంఘటన జరిగిన వెంటనే స్పందించి నిజామాబాద్‌లో సౌమ్యకు తక్షణ వైద్య సహాయం అందేలా కృషి చేసిన ఎక్సైజ్ ఉప కమిషనర్ శ్రీ సోమిరెడ్డి గారికి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ మల్లారెడ్డి గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే, సౌమ్య వైద్యానికి సకాలంలో స్పందించి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నందుకు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి, వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారికి, ఎక్సైజ్ కమిషనర్ శ్రీ హరికిరణ్ ఐఏఎస్ గారికి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టీన్ జోంగ్టు ఐఏఎస్ గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా ధన్యవాదాలు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ గారు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పోలీస్ కమిషనర్ శ్రీ సాయిచైతన్య ఐపిఎస్ గారు తక్షణమే స్పందించి దుండగులను పట్టుకునే ప్రక్రియలో అందించిన సహకారానికి ధన్యవాదాలు. సౌమ్య ఆరోగ్యం త్వరగా కొలుకోవడానికి ఆర్థిక సహాయం అందిస్తున్న అన్ని జిల్లాల కానిస్టేబుల్ సంఘ అధ్యక్ష కార్యదర్శులకు మరియు ఉద్యోగులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ప్రజల ఆరోగ్యం మరియు భద్రత కోసమే ఎక్సైజ్ శాఖ మత్తు పదార్థాల నిర్మూలనలో చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తుంది. విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ సిబ్బందిపై దాడులు చేయడం హేయమైనమైన చర్యగా భావిస్తున్నాము. ఈ ఘటనకు పాల్పడిన దుండగులపై చట్ట ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అదేవిధంగా, విధి నిర్వహణలో ఎక్సైజ్ శాఖ సిబ్బందికి జరిగే దాడులు లేదా నష్టాలకు సంబంధించి, పోలీస్ శాఖ సిబ్బందితో సమానంగా ఎక్సైజ్ శాఖ సిబ్బందికీ నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని మనవి చేస్తున్నాము. సౌమ్య త్వరగా కోలుకుని యధావిధిగా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలనీ భగవంతున్ని ప్రార్థిస్తు, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలనీ కోరుకుంటున్నాము. ఎక్సైజ్ శాఖ అండగా ఉటటుందనీ తెల్పుతున్నాము. టి. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షుడు, ఎం.పి.ఆర్. చంద్ర శేఖర్ కార్యదర్శి, కె.విజయ్ కుమార్ కోశాధికారి, ఎల్. రామకృష్ణ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్.

## అక్రిడిటేషన్ కార్డుల్లో మహిళలకు 33% తప్పనిసరి!




**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:**
తెలంగాణ ప్రభుత్వం మీడియా అక్రిడిటేషన్ 2026 నిబంధనాల్లోపలు కీలక సవరణలు చేస్తూ ఇవాళ తాజాగా జీవో నెం.103ను విడుదల చేసింది. ఈ సవరణల ద్వారా అక్రిడిటేషన్ల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మరికొన్ని నిబంధనలల్లో ప్రభుత్వం మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక మీడియా యాజమాన్యాలు డెస్క్ జర్నలిస్టుల విభాగంలో కనీసం 33% శాతం మహిళలకు అవకాశం కల్పించడాన్ని తప్పనిసరి చేసింది. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని స్పష్టం చేసింది. 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు, 1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు కేటాయించనున్నారు. 2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ఒక్కో అదనపు అక్రిడిటేషన్ కార్డును సర్కార్ మంజూరు చేసింది. అదేవిధంగా 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో ఏదో ఒకదానిలో రాష్ట్ర స్థాయిలో ఒక అదనపు కార్డును ఇవ్వనున్నారు. అలాగే ఉర్దూ బిగ్ న్యూస్ పేపర్ అనే పదాన్ని ఉర్దూ డైలీ న్యూస్ పేపర్ గా మార్చింది, రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధితో పాటు పెద్ద దినపత్రికల నుంచి ఒక డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధిని కొత్తగా ఇద్దరు సభ్యులకు చోటు కల్పించనున్నారు. ఇకపై అక్రిడిటేషన్ నిబంధనల్లో ఎక్కడ 'మీడియా కార్డు' అని ఉన్నా దానిని 'అక్రిడిటేషన్ కార్డు'గానే పరిగణించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సవరణలపై జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## మేడారాన్ని సందర్శించిన మావోరి తెగ ప్రతినిధులు

**- గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన**

**- కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క**

**ములుగు,జనవరి26( వెలుతురు):**
ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్‌కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన 'హాకా' నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ?న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు. ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు. సమ్మక్క?సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు.

## పద్మ అవార్డు ఘనత మీదే

**- నన్ను ఆదరించిన తెలుగు ప్రేక్షకులదే**

**- నటకిరీటి రాజేందప్రసాద్ వెల్లడి**

**హైదరాబాద్,జనవరి26( వెలుతురు):**
77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతల పేర్లు విడుదల చేయగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ కి పద్మ శ్రీ లభించింది. తనకు పద్మశ్రీ అవార్డు రావడంతో రాజేంద్రప్రసాద్ స్పందించారు. నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్ళందరికీ నమస్కారం. ఈ రోజు నా జీవితంలో ఎంతో సంతోషకరమైన రోజు. భారత ప్రభుత్వం నాకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది అని తెలిసినప్పటినుండి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరుని ఈ పురస్కారానికి సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. కానీ నిజం చెప్పాలంటే అవార్డు నాది కాదు, మీది. 48 ఏళ్లుగా నన్ను ఒక నటుడి గానే కాకుండా, మీ ఇంట్లో ఒక మనిషిగా, మీలో ఒకటిగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నేను నవ్వించిన, ఏడిపించిన, మా రాజేంద్రప్రసాద్ అని మీరు చూపించిన ఆప్యాయత నాకు దక్కిన నిజమైన అదృష్టం. ఆ ప్రేమే ఈరోజు నన్ను ఇక్కడ వరకు నడిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నన్ను సొంత బిడ్డ లాగా ఆదరించారు. మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేను. నాతోపాటు ఈ ఏడాది పద్మ పురస్కారాలను అందుకుంటున్న దేశంలోని మహానుభావులు అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ ఆశీస్సులు ఎప్పుడూ నామీద ఇలాగే ఉండాలి. బ్రతికున్నంత వరకు సర్వదా, మీ రాజేంద్రప్రసాద్.' అని పేర్కొన్నారు.

## జువైనల్ జస్టిస్ కింద పిల్లలను పెద్దలుగా పరిగణించడంపై హక్కుల ఆధారంగా పునస్సమీక్ష జరగాలి

**- జాతీయ స్థాయి సదస్సులో నిపుణుల స్పష్టీకరణ**

**హైదరాబాద్, వెలుతురు 2026 జనవరి 26:**
బాల నేరస్తుల సంస్కరణ చట్టం (జువైనల్ జస్టిస్ లా) – 2015 అమల్లోకి వచ్చి పదేళ్లు పూర్తయిన సందర్భంగా.. 'చట్టాన్ని ఉల్లంఘించే పిల్లలను పెద్దలుగా పరిగణించడం: హక్కులపై ప్రభావం' అంశంపై హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ స్థాయి సంప్రదింపుల సదస్సు నిర్వహించారు. పిల్లలను పెద్దల నేర న్యాయ వ్యవస్థలోకి బదిలీ చేసే ప్రక్రియను క్షుణ్ణంగా సమీక్షించడం లక్ష్యంగా.. న్యాయమూర్తులు, న్యాయవ్యవస్థ ప్రతినిధులు, న్యాయవాదులు, జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యులు, ప్రొబేషన్ అధికారులు, మానసిక ఆరోగ్య నిపుణులు, పరిశోధకులు, పౌర సమాజ సంస్థలు, మీడియా ప్రతినిధులు, ఆ వ్యవస్థలో అనుభవమున్న వ్యక్తులను ఈ సదస్సు ఒకే వేదికపైకి తెచ్చింది. ఈ సంప్రదింపుల సదస్సును.. హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం, ఆషియానా ఫౌండేషన్, కౌన్సిల్ టు సెక్యూర్ జస్టిస్, ఎన్‌ఫోల్డ్ ప్రోయాక్టివ్ హెల్త్ ట్రస్ట్, ఇండియా జస్టిస్ రిపోర్ట్, ఐప్రోబోనో ఇండియా, ఎన్‌ఎల్‌ఎస్‌ఐయూ పరిధిలోని జువైనల్ జస్టిస్ క్లినిక్ సంయుక్తంగా



నిర్వహించాయి.సుప్రీం కోర్టు న్యాయమూర్తి, జువైనల్ జస్టిస్ కమిటీ చైర్‌పర్సన్ జస్టిస్ బి.వి. నాగరత్న ప్రారంభోపన్యాసం చేశారు. చట్టంలోని సంస్కరణాత్మక, పునరుద్ధరణ స్ఫూర్తిని జువైనల్ జస్టిస్ వ్యవస్థ ప్రతిబింబిస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. జువైనల్ జస్టిస్ బోర్డులు అప్పుడప్పుడు మాత్రమే కాకుండా, క్రమం తప్పకుండా సమావేశం కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు వెలువరించిన పలు కీలక తీర్పులను ఉదహరిస్తూ.. చట్టాన్ని ప్రగతిశీల ధోరణిలో వ్యాఖ్యానించాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు. న్యాయ విచారణలు క్రమశిక్షణ, నిష్పాక్షికత, నిబద్ధతతో సాగాలే తప్ప.. ప్రజల ఆగ్రహావేశాలు న్యాయస్థానాల నిర్ణయాలను శాసించకూడదనే విషయాన్ని కూడా ఆమె పునరుద్ఘాటించారు.గౌరవ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. జువైనల్ జస్టిస్ చట్టంలోని ప్రాథమిక అంచనా, బదిలీ వ్యవస్థ వంటి సంక్లిష్టతలను వివరించారు. ముఖ్యంగా 2000 సంవత్సరం నాటి జువైనల్ జస్టిస్ చట్టంలోని పునరుద్ధరణ, పునరావాస సిద్ధాంతాల నుంచి 2015 చట్టం చాలా వరకూ పక్కకు జరిగిందని ఆయన ప్రస్తావించారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవ రావు తన స్వాగతోపన్యాసంలో.. జువైనల్ జస్టిస్ వ్యవస్థలో 'నిర్దేశిత న్యాయ ప్రక్రియ' ప్రాధాన్యాన్ని వివరించారు. చట్టంలో నిర్దేశించిన సూత్రాల మాదిరిగానే ప్రక్రియ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన స్పష్టం చేశారు. జువైనల్ జస్టిస్ అన్నది సునిశిత న్యాయం అని ఆయన పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే పిల్లల సంరక్షణ, భద్రత ఈ చట్టం నైతిక బాధ్యత అన్నారు. డైవర్షన్ సిద్ధాంతం ప్రాధాన్యాన్ని కూడా ఆయన వివరించారు. వ్యవస్థలోని వివిధ అధికారులు దానిని మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.పిల్లలను పెద్దలుగా పరిగణించే పద్ధతి వల్ల.. ముఖ్యంగా బాల నేరస్తుల సంస్కరణ చట్టంలోని సెక్షన్– 15 కింద నిర్వహించే ప్రాథమిక అంచనా ప్రక్రియలో ఎదురవుతున్న తీవ్రమైన న్యాయపరమైన, విధానపరమైన, మానసిక, హక్కుల పరమైన ఆందోళనలను వివిధ ప్యానెల్ చర్చల్లో పాల్గొన్న వారు ప్రస్తావించారు.

## ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా

**- రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**- గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది**
**- అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు : మంత్రి పొంగులేటి**



**ఏదులాపురం వెలుతురు జనవరి 26:**
రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే..**
ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గుడిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ–1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.



**కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం..**
ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట**
సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వ వైఫల్యం

**- 18,000 మంది పదవి విరమణ ఉద్యోగుల హక్కులు కాలరాసిన ప్రభుత్వం**
**- పెండింగ్ పీఆర్సీ, డీఏలను ప్రకటించాలి**
**- రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**
**- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:**
గత 18 నెలలుగా సుమారు 18,000 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తీవ్రంగా విమర్శించారు. జీపీఎఫ్ నుంచి గ్రాట్యూటీ వరకు అన్నీ బకాయిలే జీపీఎఫ్, జీఐఎస్, ఓపీఎస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యూటీ వంటి కీలక రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో విడుదల కాకపోవడంతో పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్**
తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ పదేండ్లు ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలను ఇవ్వకుండా నయవంచనకి గురిచేసింది.. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తూ ప్రభుత్వ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. ప్రభుత్వ ఉద్యోగుల, రిటైర్మెంట్ ఉద్యోగుల సమస్యల గురించి అసెంబ్లీ సమావేశాల్లో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన చలనం లేదని ఆరోపించారు..


**పెన్షన్ సవరణలో జాప్యం వృద్ధాప్యానికి శిక్షలా మారింది**
మార్చి 2024 నుంచి పెన్షన్ సవరణ (PRC) అమలు కాకపోవడం వల్ల పెన్షన్ మొత్తం సగటు జీతంలో సగం మాత్రమే అందుతోందని, కనీస పెన్షన్ పెంపు డిమాండ్లు కూడా ప్రభుత్వ ఫైళ్లకే పరిమితమయ్యాయని అన్నారు. హెల్త్ కార్డులు పనిచేయక ఆసుపత్రుల్లో అవమానాలు బకాయిలు విడుదల కాకపోవడం, ఆరోగ్య కార్డులు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రిటైర్డ్ ఉద్యోగులు ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇది మానవీయ కోణంలో ప్రభుత్వ ఘోర వైఫల్యమని విమర్శించారు.

**బకాయిల విడుదలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**
ప్రభుత్వం ఇకనైనా స్పందించి పీఆర్సీ, డీఏ, జీఐఎస్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యూటీ, జీపీఎఫ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**మహాధర్నాతో ప్రభుత్వానికి హెచ్చరిక**
రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల సాధన కోసం తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో నేడు మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా గళమెత్తి, రిటైర్డ్ ఉద్యోగుల న్యాయమైన హక్కులను సాధించుకుందామని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జనరల్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల ఉపసంహరణ అన్యాయం

**- ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల ఉపసంహరణ అన్యాయం**
**- ఇది ప్రభుత్వ కళాశాలలపై వివక్షత చూపడమే**
**- ఈ నిర్ణయంతో విద్యార్థులకు తీరని నష్టం**
**- తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**
**- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:**
గత పదేళ్లుగా ప్రభుత్వ రంగానికి చెందిన జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలుగా సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు. అన్ని అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిగా అందుబాటులో ఉండటంతో పాటు, ఇంటర్మీడియట్ విద్యా మండలికి అనుసంధానమైన సీసీటీవీ కెమెరాలు నిరంతరం నిర్వహణలో ఉండగా, అకస్మాత్తుగా ఈ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలను ఉపసంహరించుకోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎప్రైవేట్ కళాశాలలకు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల అనుమతులు ఇస్తూ, అదే అవకాశం ప్రభుత్వ రంగ కళాశాలలకు నిరాకరించడం వివక్షపూరిత నిర్ణయమని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా హాస్టళ్లలో నివసించే విద్యార్థులు ఇతర కళాశాలలకు 15 కిలోమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోందని, దీని కారణంగా విద్యార్థులు తీవ్ర అసౌకర్యం, మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ రంగ కళాశాలల్లో గతంలో కొనసాగిన విధంగానే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలను వెంటనే పునరుద్ధరించాలని, అలాగే బోర్డుకు అనుసంధానమైన సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థతోనే పరీక్షలు కొనసాగించాలని గౌరవనీయ ఇంటర్మీడియట్ విద్యా మండలిని ఆయన కోరారు. ఇది పూర్తిగా విద్యార్థుల ప్రయోజనాల కోసమేనని పేర్కొంటూ, ఈ అంశంపై విద్యా మండలి సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య విజ్ఞప్తి చేశారు.

## లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం

**- హాజరైన మంత్రులు, ప్రముఖులు**



**హైదరాబాద్,జనవరి26( వెలుతురు):**
రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భవన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# సంపాదకీయం..

# విచారణలో కాలయాపనలు దేనికోసం ?



ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్టం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషలును శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పనప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమరుగ అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

## అట్టహాసంగా జెండా పండుగ





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గణతంత్ర వేడుకలను బుధవారం సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి జనగణమన గీతాలపన చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పాటల పోటీలో గెలుపొందిన స్టూడెంట్స్ కు సర్పంచ్ సురేష్ సహకారంతో బహుమతులను అందించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,పాల్గొన్నారు.

## సంబురంగా గణతంత్ర దినోత్సవం



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట పట్టణంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్కూల్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల, పోలీస్, మిలటరీ, భరతమాత వేషాధారణలతో పాల్గొన్నారు.ప్రతి ఒక్కరికి దేశభక్తి పెంచేలా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్య బృందం, ప్రిన్సిపల్, స్కూల్ ఇంచార్జ్,టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ఇస్లామీయా అక్బర్‌ఉల్‌ఉలూమ్ మద్రాసాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని కరీంనగర్ కాలనీలో గల ఇస్లామీయా అక్బర్‌ఉల్‌ఉలూమ్ మద్రాసాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్రాసా నిర్వాహకులు, బోధకులు, విద్యార్థులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మద్రాసా నిర్వాహకులు సయ్యద్ జఫర్ హుస్సేన్ (పప్పు భాయ్) జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందన సమర్పణ చేశారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించాలనే లక్ష్యంతో నాత్ పఠనం, ఉపన్యాసాలను నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ముఫ్తీ ఉబేదుర్ రహమాన్ ఖాస్మి హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్రాసా అధ్యక్షులు సయ్యద్ మంజూరు హుస్సేన్, మద్రాస్సా నిర్వాహకులు ముఫ్తి ఇలియాస్ అహ్మద్ ఖాస్మి, సయ్యద్ మొహసిన్, అబ్దుల్ కరీం, మద్రాసా బోధకులు, డాక్టర్ ఇనాయత్, ఏం ఎండీ. షఫీ (మారుతీ షో రూమ్ మేనేజర్ ), కరీంనగర్ కాలనీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని మద్రాసాలో జరుపుకోవడం ద్వారా విద్యార్థుల్లో జాతీయ ఐక్యత, దేశభక్తి మరింత బలపడుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.



## జహీరాబాద్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్ మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యంగా జరుపుకునే పండుగ గణతంత్ర దినోత్సవమని పేర్కొన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల అపార త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, ఆ స్వాతంత్ర్య ఫలాలను ప్రజల పరిపాలనలో అమలు చేయాల్సిన బాధ్యతలు, విధులను స్పష్టంగా తెలియజేసే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవమని తెలిపారు. దేశానికి దిశానిర్దేశం చేయడానికి రచించబడిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విలువైన రాజ్యాంగమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగమే మూలాధారమని, ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు తమ తమ విశ్వాసాలకు అనుగుణంగా భగవద్గీత, ఖురాన్, బైబిల్‌ను గౌరవిస్తారని, అయితే దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా గౌరవించేది భారత రాజ్యాంగమేనని స్పష్టం చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ ఐ=ఖజజ సభ్యులు షేక్ ఫరీద్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఆర్. సుభాష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, పద్మజ, గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ వార్డ్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## హుగ్గెల్లీ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని హుగ్గెల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులు మరియు భారత రాజ్యాంగ నిర్మాణకారులకు ఘన నివాళులు అర్పించి, దేశ సేవకు గుర్తుగా నిలిచిన వారిని స్మరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకం. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కృషి కొనసాగుతున్నది. హుగ్గెల్లీ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీకొనివెళ్లడమే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహిపాల్, వార్డు సభ్యులు శోభరాణి, నరేష్, రాసమ్మ, రూత్, సునీత, సీనియర్ నాయకులు రాములు, వెంకట్ రెడ్డి, సతీష్, నర్సింహులు, ఇసామోద్దిన్, అశోక్, సిద్ధారెడ్డి, ముస్తఫా, యాదప్ప, నిర్మలమ్మ, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేశారు.



## చేగుంట వాసికి జ్యోతిష్య వాస్తు బ్రహ్మ పురస్కారం



**మెదక్ వెలుతురు జనవరి 26:** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన శనగల నవీన్ కుమార్ శర్మ "జ్యోతిష్య వాస్తు బ్రహ్మ" పురస్కారానికి ఎంపికయ్యారు అన్ని రంగాలలో ప్రతిభా శాలి అయిన నవీన్ శర్మ ఈ పురస్కారానికి ఎంపిక తో పాటు సన్మానించే అవకాశం రావడం తమ సంస్థకి అత్యంత గర్వకారణం అని ఎన్ ఎస్ ఆస్ట్రో సంస్థ నిర్వాహకులు తెలిపారు. మార్చి 15న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణం లో ఈ పురస్కారాన్ని నవీన్ శర్మ కు ప్రదానం చేస్తామని సంస్థ తెలిపింది.ప్రస్తుతం నాగోల్ బండ్లగూడ లో నివాసముంటున్న నవీన్ కుమార్ శర్మ 2009 లో హిందూపాడ్, కామ్ వెబ్ సైట్ ప్రారంభించి 17 ఏళ్లుగా ప్రపంచవ్యాప్తంగా సనాతనధర్మ ప్రచారం చేస్తున్నారు. ఈ సేవలకు గాను 2011 లో ఆయనకు న్యూయార్క్ టైమ్స్ అవార్డ్ కూడా లభించింది.ఈ సందర్భంగా నవీన్ కుమార్ శర్మ మాట్లాడుతూ "మా గురుదేవులు, మా నాన్న స్వర్గీయ మురళీధర్ శర్మ మార్గదర్శకత్వంలోనే నేను ఈ ఘనతను సాధించగలిగానని చెప్పారు. ఆయన భౌతికంగా మా మధ్య లేకపోయినా, ఆయన దీవెనలు ఈ పురస్కారం రూపంలో నాకు లభించాయని పేర్కొన్నారు ఈ పురస్కారాన్ని మా ఉన్నతికి పాటుపడిన నాన్నకు అంకితం చేస్తున్నట్టు తెలిపారు

## అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

**- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్**



**అమరావతి,జనవరి26( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం కావాలి

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ, నాంపల్లి ఎమ్మెల్యే కంటెస్టెడ్ ఎండీ ఫిరోజ్ ఖాన్**



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ, నాంపల్లి ఎమ్మెల్యే కంటెస్టెడ్ ఎండీ ఫిరోజ్ ఖాన్ అన్నారు. అసాధారణ కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని ఆయన అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏపీజే అబ్దుల్ కలాం టాలెంట్ అవార్డ్స్ 2025 -2026 ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, ఎండీ. ఫిరోజ్ ఖాన్ పాల్గొని పలు రంగాల్లో విశేష సేవలు అందించిన పలువురికి గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏపీజే అబ్దుల్ కలాం టాలెంట్ అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిస్సైల్ మాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాపి చెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలి అని అబ్దుల్ కాలం కొనియాడారు. మీ ప్రయత్నం లేకపోతే.. మీకు విజయం రాదు. కానీ, మీరు ప్రయత్నిస్తే.. ఓటమి రాదు అంటూ పలు పాఠశాలల్లో, కాలేజీల్లో సందర్శించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు ఇచ్చేరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఫౌండర్ షిరెన్ సుల్తాన, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్ నాంపల్లిలోని టీజీవోస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. టీజీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు,కార్యదర్శి శ్యామ్ కుమార్,సభ్యులు, సిబ్బంది తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా.. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... హక్కులతో పాటు బాధ్యతలు కూడా సక్రమంగా నిర్వహించి,ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ..ప్రభుత్వానికి అండగా నిలవాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అభివృద్ధిలో పరుగులు పెడుతుందని,ఉద్యోగుల పాత్ర కీలకంగా ఉందని అన్నారు. రాష్ట్ర ఉద్యోగులందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గవర్నర్ తేనేటి విందులో మురళీ మోహన్ రాజు



**వెలుతురు, హైదరాబాద్ జనవరి 26 :** ఆంధ్రప్రదేశ్ గవర్న ర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదిత్యంతో విజయవాడలోని లోక్ భవన్ నం దు సోమవారం సాయంత్రం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువజ న సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో గత 19 సంవత్సరాల నుం డి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో యువతకు ఉపయోగపడే ఎన్నో స్ఫూర్తి దయాకమైన సాహిత్య, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, యువ రచయిత కె.మురళీమోహన్ రాజు గవర్నర్ తేనేటి విందులో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ రాజును పలువురు అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ, అచ్చం నాయుడు, కొల్లు రవీంద్ర తదితరులు పాల్గొ న్నారు.

## నాంపల్లి మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో శ్రీ సాయి నగర్ కోమటికుంట బస్తీ మహారాజుల కాలనీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లీడర్షిప్ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్2 శ్రీ భీం రావు మహారాజ్ గారు హాజరై, వేడుకలకు మరింత ఉత్సాహం అందించారు. ఈ సందర్భంగా బస్తీ పెద్దలు దశరథ్ మహారాజ్, ప్రసాద్ మహారాజ్, అనిల్ కుమార్ మహారాజ్, నవీన్ మహారాజ్, రాజేందర్ మహారాజ్, కృష్ణమూర్తి మహారాజ్, రఘు మహారాజ్, సాయి కుమార్ మహారాజ్, విజయ్ కుమార్ మహారాజ్ ఆసిఫ్ నగర్ మండల వీజీా అధ్యక్షులు శివ మహారాజ్, దేవానంద్ మహారాజ్, నవీన్ మహారాజ్, హిమాయత్ నగర్ మండల అధ్యక్షులు నర్సింగ్ మహారాజ్, మోడీ మహారాజ్ గార్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు.



**బషీర్ బాగ్ వెలుతురు జనవరి 26:** వ 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ కార్యాలయం అవరణలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. గణతంత్ర వేడుకలకు కమిషనర్ రావడంతో ఎక్సైజ్ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్కు పోలీసులు గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనర్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, జాయింట్ కమిషనర్ సురేష్ రాథోడ్ కమిషనర్తో జాతీయ జెండా విష్కరణలో పాల్గొన్నారు. డిప్యూటి కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, ఎక్సైజ్ సూపరిండెంట్లు, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ టీమ్లు , ఇతర కార్యాలయం సిబ్బంది గణతంత్ర వేడుకల్లో పాల్గోన్నారు.

## రామంతపూర్ శ్రీరామ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ వద్ద 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** రామంతాపూర్ శ్రీరామ కాలనీ, శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దొంతిరి కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇటికాల విష్ణుమూర్తి, కోశాధికారి జడిగ చంద్రయ్య, శైలేందర్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ కుమార్, పున్న శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమార్, వెంకటేష్, తిరుపతయ్య మరియు కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆవిష్కరించిన కమిషన్



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఘనంగా జరిగాయికమిషన్ చైర్మన్ షామీమ్ అక్తర్ సభ్యులు సిబ్బంది తో కలసి నాంపల్లి లోని కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు.

# రిపబ్లిక్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం




**హైదరాబాద్ జనవరి 26 (వెలుతురు):** రిపబ్లిక్ డే సందర్భంగా 26 జనవరి 2026న సికింద్రాబాద్ అహ్మదియ్య ముస్లిం జమాత్ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అహ్మదియ్య ముస్లిం జమాత్ అధ్యక్షులు షమీమ్ అహ్మద్, జుబైదా కలీమ్ కమ్యూనిటీ మహిళా అధ్యక్షురాలు ఉపాధ్యక్షురాలు అఫ్రోజ్ బానో నాయకత్వంలో కమ్యూనిటీకి చెందిన అనేకమంది వాలంటీర్లు కలిసి సికింద్రాబాద్లోని మస్జిద్ నూర్ వద్ద ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు అవసరమైన ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వృద్ధుల విభాగం అధిపతి తాహిర్ అహ్మద్ యువజన విభాగం అధిపతి రిజ్వాన్ మహమ్మద్ సమగ్రంగా పర్యవేక్షించారు.మెడికోవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణుల సహకారంతో ఈ కమ్యూనిటీకి చెందిన డా. రజ్జాక్, డా. సామియుద్దీన్, డా. అమెరా గారు మరియు మరికొందరు నిపుణ వైద్యులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు. మిషనరీ ఇన్చార్జ్ మౌలవి నూర్ మియా సాహెబ్ మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరం ద్వారా సుమారు 150 మంది రోగులు లబ్ది పొందారని తెలిపారు. రోగులు మానవ సేవా దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అహ్మదీయా ముస్లిం జమాత్కు కృతజ్ఞతలు తెలిపారు. అహ్మదీయా ముస్లిం జమాత్ అనేది శాంతిని పెంపొందించే ఇస్లామిక్ సముదాయం. ఇది 1889 సంవత్సరంలో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఈ కాలపు వాగ్దత్త మస్సిహ్, మెహిదీ గారి మార్గదర్శకత్వంలో స్థాపించబడింది.ఈ సముదాయ ప్రధాన కార్యాలయం పంజాబ్ రాష్ట్రంలోని ఖాదియన్లో ఉంది. ఈ కమ్యూనిటీ అన్ని రకాల హింసను ఖండిస్తూ, మానవ గౌరవాన్ని చాటి చెప్తుంది. నినాదం "అందరినీప్రేమించు, ఎవరినీ ద్వేషించకు" అనే సిద్ధాంతాన్ని మేము గట్టిగా నమ్ముతాము. అహ్మదీయా ముస్లిం జమాత్కు అనుబంధంగా పనిచేస్తున్న హ్యూమానిటీ ఫస్ట్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆహారం, త్రాగునీరు, పునరావాసం మరియు విపత్తు సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటోంది. ఈ కమ్యూనిటీ 5వ ఉత్తరాధికారి హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు ప్రస్తుత ప్రపంచ అహ్మదీయా ముస్లిం జమాత్ ఖలీఫాగా ఉన్నారు. కమ్యూనిటీ గ్లోబల్ ప్రధాన కార్యాలయం యుకే లో ఉంది. ప్రస్తుత ఖలీఫా గారి దైవ మార్గదర్శకత్వంలో, అహ్మదీయా ముస్లిం జమాత్ ప్రపంచంలోని 210కిపైగా దేశాల్లో విస్తరించి, శాంతి, సమానత్వం, న్యాయం, దేశభక్తి, కరుణ మరియు సోదరభావం వంటి ఇస్లాం మూల సిద్ధాంతాలను ప్రచారం చేస్తోంది అని తెలిపారు.

## కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు అధిక నిధులు కేటాయించాలి

***28 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్***



**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** జనవరి 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా బీసీలకు అధిక నిధులు కేటాయించాలని కోరుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్లో ఓబీసీలకు బిక్ష మేసినట్లు అరకొర నిధులు కేటాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం పన్నుల రూపంలో కోట్ల రూపాయలు ఓబీసీల దగ్గర వసూలు చేస్తూ పెట్టుబడి దారులకు పారిశ్రామిక వేత్తలకు అనిల్ అంబానీ,ఆదాని వంటి కార్పొరేట్లకు కు మా సొమ్ము అంతా దోచి పెడుతున్నారు అని అన్నారు.ఓబీసీ ప్రధానిగా ఉన్న ఓబీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎర్రబెల్లి దుర్గయ్య లక్ష్మణ్ వర్షిత్ చరణ్ హేమంత్ జస్వంత్ శివ మనీ సాయి శివమణి పవన్ శివకుమార్ శ్రీ సాయి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ డివిజన్ లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్






**హైదరాబాద్ వెలుతురు జనవరి 26:** సోమవారం రోజున 77 గణతంత్ర దినోత్సవమ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లోని 20 చోట్ల లో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు బస్తీహిలు పాసులు పాల్గొన్నారు.

## మంచాల వికలాంగుల పునరావాస కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంచాల వెలుతురు జనవరి 26:** మంచాల మండల కేంద్రంలో విక లాంగుల పునరావాస కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవాలు ఘ నంగా నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో మంచాల మండల సమైక్యఅధ్యక్షురాలు శ్రీలతఏఎఫ్ ఎం శేఖర్ గౌడ్ సీసీ లు ఎన్ హెచ్ సిలాల్ సింగ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఏరుకొండ మహేష్ ఏరుకొండ రచన బాలరాజ్ గ్యార శేఖ రెఅశ్వల మాధవి బాల్ రాజ్ విద్యా ర్థులు ఉపాధ్యాయులు గ్రామంలోని పెద్దలు యువకులు వికలాంగులు నాయకులు అశ్వాల బా లరాజ్ చీర రమేష్ మొగిలి స్వామి అలివేలుఎ న్ హెచ్ సి టీచర్లు సరూప యువకులు కడారి ఐలేష్ శ్రీశైలం శ్రీకాంత్ మల్లేష్రాజు శివ జల్దీప్ రెడ్డి రవి మల్లేష్ యశ్వంత్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దేశభక్తి సందేశాలతో గణతంత్ర వేడుకలు...

**- జెండా ఆవిష్కరించిన మాధవరం రంగారావు...**




**శేరిలింగంపల్లి, జనవరి 26 వెలుతురు:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీలో జాతీయోత్సాహం వెల్లివిరిసింది. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల మధ్య గౌరవప్రదంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో యువత పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## జనసేన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కూకట్పల్లి కేపీహెచ్బీ కాలనీ 5వ ఫేస్లోని తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో దేశభక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. జనసైనికులు, వీర మహిళల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరగగా, అనంతరం జాతీయ గీతం ఆలపించి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను నాయకులు వివరించారు. దేశ సేవలో భాగస్వాములైన పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మచ్చ సుధాకర్, శిరీషతో పాటు వివిధ నియోజకవర్గాల నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## 77 వ ఘనంగా గణతంత్ర వేడుకలు



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్లో జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది కలసి జాతీయ పథకాన్ని ఆలపించారుద

## నాంపల్లిలోని టీఎన్జీవోస్ కార్యాలయంలో 77 వ గణతంత్ర వేడుకలు



**బషీర్ బాగ్ వెలుతురు 26 జనవరి :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్జీవోస్ హైద్రాబాద్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి టిఎన్జీవోస్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్,కార్యదర్శి శ్రీనివాస్,సభ్యులు సిబ్బంది తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## పటేల్ చెరువు తండా గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**పటేల్ చెరువు తండా గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్**



**పటేల్ చెరువు తండా గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్**

**మంచాల వెలుతురు జనవరి 26:** మంచాల మండలం పటేల్ చెరువు తండా గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచ్ మెగావత్ రాజ్య లక్ష్మి లక్ష్మణ్ నాయక్ ఉపసర్పంచ్ మెగావత్ రమేష్ నాయక్ వార్డు సభ్యులు కలిసి జాతీయ ప తాకంఎగురవే శారుఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మెగావత్ రాజునాయక్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్ వార్డు సభ్యులు కృష్ణవేణి లచ్చునాయక్ అర్జున్ నాయక్ సంతోష్ నాయక్ గణేష్ నాయక్ రాజు నాయక్,సరిత ఫీల్డ్ అసిస్టెంట్ బాబుజి కారోబార్ క్రాంతి కుమార్ అం గన్వాడి ఉపాధ్యాయులు సరోజ మంగ గ్రామ సిబ్బంది పద్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలుమరియు గ్రామప్రజలు యువకులు తదితరులు పాల్గొ న్నారు అనంతరం గ్రామసర్పంచ్ మెగావత్ రాజ్యలక్ష్మి లక్ష్మణ్ నాయక్ గారు 4వ తరగతి చదు వుతున్నవిద్యార్థులకు 5వతరగతి గురుకుల పాఠశాలఎంట్రెన్స్ పుస్తకాలు పంపిణీ చేయడం జ రిగింది

# నల్గొండ

## రామన్నపేట డిగ్రీ కళాశాల అధ్యాపకునికి జిల్లాస్థాయి పురస్కారం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావుకు జిల్లాస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రధానం చేశారు. కళాశాలలో దోస్త్ కోఆర్డినేటర్ గా రూసా కోఆర్డినేటర్ గా, యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ గా, ఎన్ సి సి కేర్ టేకర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళాశాలల్లో జరిగే అన్ని కార్యక్రమాల్లో చక్కని సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్న వెంకటేశ్వరరావును జిల్లా స్థాయి పురస్కారం పొందిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం జెండాను ఆవిష్కరించి, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం




మాట్లాడుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం మన ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలని, మన దేశంలో లింగ, జాతి,మత, తారతమ్య భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థుల కవాతు అందరిని ఆకట్టుకున్నది ఈ సందర్భంగా పూర్తి వందేమాతర గీతాన్ని తెలుగు అధ్యాపకులు కృష్ణ కౌండిన్య పాడగా, అందరూ అనుసరించారు. తర్వాత చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కిషన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నరేష్ రాజ్యాంగ పరిషత్, రాజ్యాంగ రచన విధానాన్ని వివరించారు. పాలనా శాస్త్ర అధ్యాపకులు తాటిశెట్టి శ్రీనివాసులు గణతంత్రం దినోత్సవను కొనియాడారు. తెలుగు అధ్యాపకులు ఆంజనేయులు చక్కని పాటతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతి ప్రధానం చేశారు. ఈ గణతంత్ర దినోత్సవలను అత్యంత ఘనంగా నిర్వహించడంలో పాలుపంచుకున్న ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం రవీంద్రావుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి వాక్యాతగా ఆంగ్ల అధ్యాపకులు రాధిక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఎన్ సి సి క్యాడేట్స్ , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మునుగోడు, జనవరి 26 (వెలుతురు):** మునుగోడు మండలం చీకటిమామిడి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్‌లు గోపీ, సంతోష్ కుమార్, లైన్మెన్‌లు లింగస్వామి, అంజయ్య, వేణు, అనిల్, కొరుపోలు అశోక్, రమేష్, లింగస్వామి, అద్దంకి వెంకన్న, కుమార్, రమేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.అలాగే స్థానిక సర్పంచ్ సైదులు, స్కూల్ విద్యార్థులు మరియు ఇతర గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

**మునుగోడు జనవరి 26 వెలుతురు:** మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అందజేసిన బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి ప్రపంచ విజ్ఞాన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి దానిని



దేశ ప్రజలకు అంకితం చేశారని వారన్నారు అదేవిధంగా 1949 నవంబర్ 26న ఆమోదించి 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని అన్నారు భారత ప్రజాస్వామ్య సార్వ సాత్రక గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ దేంగా నడుచుకోవాలని వారు అన్నారు అదేవిధంగా మన భారతదేశం సార్వ సాత్రక సార్వభౌమ ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగ అవతరించిన ఈ చారిత్రక సందర్భంగా ప్రతి పౌరుడు కి స్వేచ్ఛ స్వతంత్రం ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమా సమాజాన్ని సృష్టించిన రాజ్యాంగ నిర్మాతల ఆశయ సాధనకై కృషి చేయాలని వారు అన్నారు.

## రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ నోముల నరసయ్య కి కేంద్ర ప్రభుత్వ పురస్కారం



**నల్లగొండ వెలుతురు జనవరి 26:** కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో పనిచేస్తున్న రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ నోముల నరసయ్య గారికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అతి ఉత్కృష్ట సేవా పథకం అందజేయడం జరిగింది. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గౌరవ కమాండెంట్ ఎం. రామకృష్ణ గారి చేతుల మీదగా ఈ పురస్కారాన్నీ ఎన్ నరసయ్య అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ గారు మాట్లాడుతూ, శ్రీ నోముల నరసయ్య గారు చేసిన సేవలు ప్రశంసనీయమైనవని, ఇతను ఇతరులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. నరసయ్య గారి సేవలు, వారి కృషి, అంకితభావం పట్టుదలతో పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొనీ అభినందించారు

## కనుల పండుగ గా..పార్వతీ పరమేశ్వరుల.. కల్యాణం

**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 26:** సోమవారం తెల్లవారు జామున శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు.. అంగరంగ వైభవంగా రామలింగేశ్వరుడి కల్యాణ మహోత్సవం. అంగరంగ వైభవంగా ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం – పుష్ప దంపతులు. నార్కెట్‌పల్లి మండలం



చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ వేడుక సోమవారం తెల్లవారుజామున అర్చక బృందం వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఆలయంలో స్వామి వారిని



దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు.. స్వామి వారి కల్యాణం వేడుకను జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్త జనంతో కిక్కిరిసింది ఆ కలహం మధ్య భక్తులు స్వామి వారి కళ్యాణం చాలా ఓపికగా తిలకించారు.

## ఔరవాణిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 26:** నార్కట్పల్లి మండలంలోని ఔరవాణి గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కుల పరమేష్, ఉప సర్పంచ్ శివరాత్రి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. గ్రామ ప్రముఖులు పెద్దలు పాఠశాలలో జరిగినటువంటి కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యక్తి ఎడ్ల యాదగిరిరెడ్డి పాఠశాల అభివృద్ధి నిమిత్తం పదివేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. గ్రామ పెద్దలు నడిగోటి జలంధర్ ఆటపాటలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఉప సర్పంచ్ శివరాత్రి వెంకటేష్ అందరికి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామాజిక ఉద్యమకారుడు ఔరవాణి గ్రామ కంటెస్టెడ్ అభ్యర్థి ముప్పిడి మారయ్య మాట్లాడుతూ గ్రామ పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రముఖులు, పుర ప్రముఖులు, ప్రజాస్వామ్య వాదులు అందరూ సహకరించాలని పాఠశాల విద్యార్థులకు ఏదోరకంగా సహాయపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొంతల రవి, ముప్పిడి రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తక్కెళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ధర్మయ, శ్రీను, భవాని, సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రేణుక, గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## గుండాల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గుండాల జనవరి26 (వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని ఆయా గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎస్ హరికృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎం చండీరాణి, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై తేజం రెడ్డి, వెటర్నరీ హాస్పిటల్ వద్ద యాకూబ్, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ అంబాల నరసింహులు, ప్రెస్ క్లబ్ వద్ద సిరిపురం దశరథ, సీతారాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాలి పద్మ వెంకన్న, వివిధ గ్రామాలలో సర్పంచులు ఉపాధ్యాయులు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన హై కోర్ట్ న్యాయవాది ఎంఏ రహీం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ప్రస్తుతము సబ్ ఇన్స్పెక్టర్ గా బండ సోమయ్య, ప్రభుత్వ టీచర్ గా కేమిడి సోమయ్య, హైకోర్టు న్యాయవాదిగా ఎంఏ రహీం, పోలీసు డిపార్ట్మెంట్లో యాదగిరి, కిష్టయ్య లాంటి మరెందరో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు చదువుపై అవగాహన కల్పించారు.






గ్రామ యువతకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో ఎంపీ ఓ ఎం ఏ సలీం, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, సీతారాంపురం గ్రామలో సర్పంచ్ కాలి పద్మా వెంకన్న, ఉప సర్పంచ్ మల్లెపాక నరేష్, హై స్కూల్ హెడ్మాస్టర్ పద్మజ, మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ రాములు, కస్తూర్బా ప్రిన్సిపల్ విజయలక్ష్మి,పిఎస్ హెడ్మాస్టర్ రామ్ నరసయ్య, సీఈఓ నాగయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య, మరియు హాయ్ ఆ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి మామిడి గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా సీఐ ఏరుకొండ వెంకటయ్య



**మునుగోడు జనవరి 26 వెలుతురు:** మునుగోడు మండలంలోని చీకటిమామిడి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పలువురు విరాళాలు అందజేశారు.గ్రామానికి చెందిన ఎరుకొండ వెంకటయ్య,ఎల్ బి నగర్ సిఐ గారి నానమ్మ తాత జ్ఞాపకర్థం ఎరుకొండ పెంటమ్మ,రాజయ్య ల జ్ఞాపకార్థం పాఠశాల కు కళావేదిక ను నిర్మించారు.కొమ్మినేని పద్మారావు పాఠశాలకు రెండు డీజే బాక్సులు, ఒక యాంప్లి ఫైర్,సింగం సైదులు సీసీ కెమెరా, ఎరుకొండ మహేష్ విద్యార్థులకు బహుమతులు,అందజేశారు. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి అనిత,అంగన్వాడి పాఠశాలలో జీడిమడ్ల శోభ,చీకటి మామిడి సబ్ స్టేషన్ లో ఏ ఈ నరేందర్ జెండా ఆవిష్కరణ చేయటం,ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు జెండా విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చీకటిమామిడి గ్రామ సర్పంచ్ జీడిమడ్ల సైదులు,ఉపసర్పంచ్ పొలగోని అంజయ్య,వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ లు,యువకులు, విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు దాతలను శాలువాతో సన్మానించారు.

## ఉత్తటూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రామన్నపేట మండలం ఉత్తటూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిక్షనిరీలు మరియు స్పోర్ట్స్ యాక్టివిటీస్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమానాలను మేడి రాజు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం కావడంతో పాటుగా పేద విద్యార్థులకు సహకారము సహాయం అందించిన వారవుతారన్నారు. ఈ



సందర్భంలో మేడి రాజు మాట్లాడుతూ చదువుతున్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరచడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## కోమ్మాయిగూడెం ఆరే సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26:** కొమ్మాయిగూడెం గ్రామం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దగ్గర మొట్టమొదటిసారిగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఆరే సంగం అధ్యక్షుడు చీమలపాటి జగదీష్ , ఆరే కులం సభ్యులు మరియు కొమ్మయిగూడెం గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఉప సర్పంచ్ తీర్పాల ఐలయ్య వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసఫ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మునుగోడు, జనవరి 26 (వెలుతురు ):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్(సి బి ఎస్ ఇ) పాఠశాలలో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల కోసం వివిధ క్రీడా పోటీలను నిర్వహించగా,వాటిలో విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎలిజిబెత్ రాణి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ప్రిన్సిపల్ రాజ్యాంగ విలువలు, దేశభక్తి భావన, క్రమశిక్షణ యొక్క ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ చూపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధం లక్ష్మయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 26:** నార్కట్ పల్లి పట్టణంలో ప్రతిరోజు ఉచిత భోజనం లో భాగంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 485 రోజున కీ,శే, అర్ధం లక్ష్మయ్య 21వ వర్ధంతి జ్ఞాపకార్థంగా వారి కూతురు అల్లుడు గంధం భాస్కర్ మంజువాణి 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు,బాటసారులకు, అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధం భాస్కర్ మాట్లాడుతూ మా మామ గారు నిజాయితీ కీ మారుపేరుగా బ్రతికాడు, 100మంది నిరుపేదలకు సహాయం చేసేవారు. ఇప్పుడు నిజమైన నిరుపేదల ఆకలి తీర్చటం గొప్ప సంతోషంనీ ఇచ్చింది.ఇంతటి పెద్ద కార్యక్రమం నడుపుతున్న ధైద నాగరాజు కీ ధన్యవాదములు. మా ముఖ్యమైన రోజులని ఇక్కడ జరుపటం పుణ్యంకర్యంగా భావిస్తాం అని తెలిపారు.

## గణంగా 77వ. గణతంత్ర దినోత్సవం వేడుకలు





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 26:** నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడు తూ భారత రాజ్యా ంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరిం చుకుని ప్రతీ ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజా స్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ. మన దేశానికి దిశానిర్దేశి ప్రతి పౌరుడికి దిక్సూచి నేటి ప్రపంచ శక్తికి నాటి పునాది. ఎందరో త్యాగానికి పరిపూర్ణత తెచ్చినది మన రాజ్యాంగం ఈ రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు పఠించి పాటించాలని కోరుకుంటూ, సాంకేతిక యుగంలో సమర్థత. నైపుణ్యాలు పెంచుకుంటూ. ప్రగతిపూర్వక అభ్యుదయ జగత్తులోకి ప్రయాణిస్తూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సగర్వంగా జరుపుకుంటున్న భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ మరియుపాలకమండలి సభ్యులు ఈఓ సుబానోద్దీన్ గ్రామ ప్రజలు వివిధ పార్టీ ల నాయకులు పాత్రికేయులు పాల్గొన్నారు



వీరితో పాటు వార్డు మెంబర్ బాకరం జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బాజా హేమంత్ పెద్దమాల మాదాసు నరేష్ బట్టపోతుల అజయ్ తదితరులు పాల్గొన్నారు

## జేపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెలుతురు, చారకొండ జనవరి 26 :** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు బీసీ, ఎస్సీ,ఎస్టీ (జేఏసీ) ఆధ్వర్యంలో చారకొండ మండలం, జేపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మల్లెపా కుల జంగమ్మ–నర్సింహ్మ ముఖ్య అతిథి గా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వంకేశ్వరం రమే ష్, సైదులు, బిఆర్ఎస్ సీనియర్ నాయ కులు మాజీ వార్డు మెంబర్ వెలిజాల వెంకటేష్, మల్లెపాకుల శేఖర్, బిఎస్.పి నాయకులు రవికిష్టన్, జేఏసీ నాయకు లు వెంకటేష్, గణేష్, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

### రాజీవ్ గాంధీ విగ్రహం ముందు గణతంత్ర దినోత్సవం వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 26:** మండల కేంద్రంలో స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ముందు గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు



మరియు పుర ప్రముఖుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.వనం చంద్రశేఖర్ రాజవ్ గాంధీ విగ్రహం కమిటీ చైర్మన్

# మంచాల మండల కేంద్రంలో వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన

**తాహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జగన్ ఆర్ఐ శ్రీనివాస్ ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ అజీమ్ సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ ఈ ఓ ఆర్ డి ఉమారాణి**



మంచాల తాహసిల్దార్ కార్యాలయం ముందు వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు



మంచాల ఎంపీడీవో కార్యాలయంలో వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో కార్యాలయం అధికారులు

**మంచాల వెలుతురు జనవరి 26:**
మంచాల మండలం కేంద్రంలో వెలు తురు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ కార్యాలయం అధికారులు సీనియర్ అసిస్టెంట్ జగన్ ఆర్ ఐ శ్రీనివాస్ జూనియర్ అ సిస్టెంట్ నాగరాజు ఎంపీడీవో కార్యాలయం అధికారులు సూపర్డెంట్ అజీమ్ సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ ఈ ఓ ఆర్ టి ఉమారాణి ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరా జ్ ఎస్టీ సెల్ నాయకుడు నేనావత్ శ్రీనివాస్ నాయక్ వెలుతురు దినపత్రిక ఇబ్రహీంపట్నం నియో జకవర్గం రిపోర్టర్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది భాస్క ర్ ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ వెంకటయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా నగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన విఠల్ నాయక్**



**కాప్రా జనవరి 26 వెలుతురు:**
సాయిబాబా నగర్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ, మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే స్వతంత్ర భారతదేశం సాధ్యమైందని అన్నారు. పరాయిపాలన నుంచి విముక్తి పొందిన భారతదేశానికి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తో పాటు 283 మంది ద్వారా రూపకల్పన చేయబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిన సందర్భంగా ఈ దినాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మూర్తుజా, చోటు, ప్రదీప్, రియా, ఎం.డి., లుక్మాన్, సమ్మాద్, రెహమాన్, హషీమ్, అజర్, గీశాంత్, ఫరాహాన్, సీక్రెండర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి..**



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**
కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖాదర్, రుక్మొద్దీన్, మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏ. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశభక్తి గీతాలు, నినాదాలతో వాతావరణం దేశభక్తిమయంగా మారింది. నాయకులు భారత రాజ్యాంగ విలువలు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు గుర్తు చేస్తూ ప్రజలకు సందేశం ఇచ్చారు. దేశ ఏకత్వం, సామరస్యాన్ని కాపాడాలని, యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీ కో-ఆర్డినేటర్ అడ్వకేట్ హుస్సేన్, ఏ. బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, మేడ్చల్ జిల్లా ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, డివిజన్ ఓబిసి సెల్ అధ్యక్షుడు నరేష్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షులు మాదారి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, సీనియర్ సభ్యులు పీ. తిరుపతయ్య యాదవ్, ఎండీ హలీమ్ భాయ్, వాహద్, శంకర్ గౌడ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ సోను తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి

**- పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**
భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26 న ప్రతి ఏటా నిర్వహించే గణతంత్ర దినోత్సవం లో భాగంగా ఆదివారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని బస్తి లోని 1వ రోడ్ లో స్థానిక నేతలు, బస్తి వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తీసుకువచ్చిన మహానుభావులు, రాజ్యాంగాన్ని రచించి అమలుకు కృషిచేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ వారు వేసిన మార్గంలో నడుస్తూ దేశాన్ని రక్షించడంతో పాటుగా మరింత అభివృద్ధికి పాటుపడలన్నారు. అనంతరం పలువురు పాఠశాల విద్యార్థులు చేపట్టిన వివిధ విన్యాసాలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, పేర్ని ధర్మారావు హనుమంత రెడ్డి ముత్యం వెంకట్ రెడ్డి రాంరెడ్డి కె.వి.రాజు, అనంత రాములు, అడెపు ప్రభాకర, హనుమంత రెడ్డి, కన్నారావు, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రయ్య, పాండు గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అనంతరం వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఆరుట్ల సర్పంచ్ మానుపాటి శోభా కుమార్ వార్డు సభ్యులు**



మంచాల గ్రామపంచాయతీలో వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగం గౌడ్ వార్డు సభ్యులు



ఆరుట్ల గ్రామంలో ఎం జె ఫిట్నెస్ వ్యాయామశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్



ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాల యం పైన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామసర్పంచ్ మానిపార్టీ శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి చిలుకల వెంకటేష్



ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సిద్ధగోని గిరిదర్ గౌడ్ గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరా జ్



మంచాల గ్రామంలో జాతీయ జెండా ఎగరవేసిన గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందు ల లింగం గౌడ్ వార్డు సభ్యులు



ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయం ఎదుట జాతీయ జెండా ఎగురవేస్తున్న గ్రామ శాఖ అధ్యక్షు డు నూకం బాలరాజ్ ముదిరాజ్



ఆరుట్ల గ్రామంలో వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరి స్తున్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ నుకం రాజు ముదిరాజ్ సభ్యులు ప్రజాసం ఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

**మంచాల మండలం వెలుతురు జనవరి 26:**
మంచాల మండలం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచాల తహసిల్దార్ కార్యాలయం లోతహసిల్దార్ వెంకటప్రసాద్ ఎంపీడీవో కా ర్యాలయంలోఎంపీడీవో అన్నారం బాలశంకర్ మంచాలపోలీస్ స్టేషన్ లో సిఐ మధు మంచాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్ జాతీయ జెండా ఎగురవేశారు ఆరు ట్ల గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ గ్రామపంచాయతీ కార్యాలయం పైన గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సిద్దగోని గిరిధర్ గౌడ్ ప్రాథమిక పాఠశాలలో మోహన్ గౌ డ్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుప్రియ ఎం జె ఫిట్నెస్ వ్యాయామశాలలో గణతంత్ర వేడుకల్లో ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్య క్షుడునూకం బాలరాజ్ ముది రాజ్ జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం వెలుతురు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవి ష్కరించారు ఈ కార్యక్రమంలో.వెలుతురు దినపత్రిక ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రిపోర్టర్ వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్, ప్రజాగళం దామెర భూపాల్ వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామపెద్దలు విధ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కూకట్ పల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత డా. సత్యం శ్రీరంగం**



**కూకట్‌పల్లి, జనవరి 26 వెలుతురు:**
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో దేశభక్తి వాతావరణం నెలకొంది. కైతలపూర్, బాలాజీనగర్, గాయత్రినగర్, బాలానగర్, ప్రకాష్ నగర్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించి స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరంగం మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, కృషితో ఏర్పడిన రాజ్యాంగాన్ని పరిరక్షించడం మన అందరి కర్తవ్యం. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు కల్పించి సాధికారతను అందించింది. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ బలమైందని, అన్ని వర్గాల హక్కులను దృష్టిలో ఉంచుకుని సామాజిక న్యాయం సాధించాలనే దృక్పథంతో డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు” అని ఆయన పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణరాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, గణేష్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పన్నాల రాజశేఖర్ రెడ్డి తదితరులతో పాటు బాలయ్య, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, హేమంత్, సృంజిత్ గౌడ్, అరుణ్ గౌడ్, బాలాజీ మనోహర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, రాము గౌడ్, మధు మోహన్, శ్రీకాంత్ ముదిరాజ్, జహంగీర్, సుంకన్న, విట్టల్ రెడ్డి, కనకయ్య, జమీల్, స్థానిక కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద సోమవారం దేశభక్తి వాతావరణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ కార్యదర్శి, పీసీసీ కో-ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ హాజరయ్యారు. ఆయన జాతీయ పతాకానికి వందనం చేసి, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ గీతాలాపన అనంతరం స్థానిక నాయకులు దేశ సేవలో యువత పాత్ర కీలకమని పేర్కొంటూ ఐక్యత, శాంతి, సామరస్యాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారాజపుత్, ఏఎంసీ సభ్యులు ఫణింద్ర, కొప్పిశెట్టి దినేష్, గంధం కరుణాకర్ నాయుడు, అరవింద్ రెడ్డి అప్పారావు, నితీష్ గౌడ్, గంధం రాజు, రాజేష్ గౌడ్, జిబిన్, మణికంఠ, సంధ్యారాణి, రజిత, అరవింద, వనజ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్ఫూర్తితో మార్మోగిన రామకృష్ణ కాలనీ

# ఘనంగా జెండా ఆవిష్కరణ



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:**
రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పండుగను పురస్కరించుకుని కాలనీలో జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు జనం పల్లి పురేందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్రరావు సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి సిఐ కె.వి. సుబ్బారావు, ఎస్సై చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ తరఫున సిఐ, ఎస్సై లకు సత్కారం చేసి స్మారక చిహ్నాలు అందజేశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో ప్రతి సంవత్సరం జాతీయ పండుగలను కాలనీవాసులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఐక్యంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. శ్రీధర్ రావు, జి. ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తం, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సుధాకర్, కిషోర్, సునీల్ పటేల్, వెంకటేశ్వరరావు, రాఘవేందర్, సూర్యనారాయణ, కె.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్య కల్పన ఏకాంత్ గౌడ్...



**శేరిలింగంపల్లి, జనవరి 26 వెలుతురు:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్‌లో దేశభక్తి వాతావరణం నెలకొంది. వివేకానంద నగర్ కమాన్ సమీపంలోని వివేకానంద ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగం దేశానికి బలమైన పునాది అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. దేశ అభివృద్ధిలో కార్మికులు, సాధారణ ప్రజల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఆటో యూనియన్ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ లో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**- జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...**



**ఆల్విన్ కాలనీ, జనవరి 26 వెలుతురు:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో దేశభక్తి వాతావరణం నెలకొంది. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగానికి ప్రతీకగా నిలుస్తుందని, దేశ సమగ్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. యువత దేశభక్తి స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## త్యాగధనుల స్ఫూర్తితో దీనబందుకాలనీ అభివృద్ధి

### - మహేందర్ నాయక్



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు :** స్వాతంత్ర్య సముపార్జనకై ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాలని దీనబంధుకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మాలోత్ మహేందర్ నాయక్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ పెద్దలు, కాలనీవాసులు, యువకులతో కలిసి అసోసియేషన్ కార్యాలయం వద్ద మహేందర్ నాయక్ సోమవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను ప్రతి పౌరుడు తప్పనిసరిగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్యాగధనుల స్ఫూర్తితో కాలనీ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములై ముందుకు సాగుదామన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతం నడుమ సమైక్యతభావం ఉప్పొంగిపోయింది. పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ నాయక్ ముందుచూపు, సేవాభావం, నాయకత్వ పటిమ ప్రజల మనసులను గెలుచుకున్నాయని ప్రశంసించారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ ముందుండే మహేందర్ నాయక్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆవుల రాజు, రామారావు, శ్రావణ్ కుమార్, రాంబాబు, కే వెంకటేష్, సుదర్శన్, రామ్దాస్, రాంబాబు, శ్రీనివాస్, నవీన్, నరసింహ, దేవేందర్ నాయక్, గంగాధర్, పృధ్వీధర్, విశ్వధర్, సత్యనారాయణ రెడ్డి, చంద్ర రెడ్డ, సలీం, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఏకత్వం, దేశసేవ పట్ల అంకితభావం పెంపొందించుకోవాలి - కుమార్ యాదవ్



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో జరిగింది. బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి భారతీయుడు పునరంకిత భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. భారతీయులుగా జాతీయ ఏకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు దేశసేవ పట్ల మన అంకితభావాన్ని మరింత పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. దేశ సమైక్యత, జాతి నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీవాసులు, యువత, మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

### - విజేతలకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతుల ప్రదానం

**కుషాయిగూడ, జనవరి 26 వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు మల్కాజ్గిరి జిల్లా జడ్జి బాల భాస్కర్ ఆదేశాల మేరకు, జాతీయ బాలికల దినోత్సవం (నేషనల్ గర్ల్ చైల్డ్ డే)ను పురస్కరించుకుని కుషాయిగూడ కోర్టు ఆవరణలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను నల్సార్ యూనివర్సిటీ, మహీంద్రా యూనివర్సిటీ, తెలంగాణ గవర్నమెంట్ మహిళా లా కాలేజ్ (మేడ్చల్) విద్యార్థినీవిద్యార్థుల కోసం నిర్వహించగా, బాలికలకు న్యాయం జరిగేలా చూడటం, హింసను అంతం చేయడం అనే అంశాలపై వ్యాసాలు రాయించారు. ఈ వ్యాసరచన పోటీలలో పయ్యావుల రమ్య (నల్సార్ యూనివర్సిటీ) ప్రథమ విజేతగా నిలవగా, సీయోను బాత్రా ద్వితీయ విజేతగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈరోజు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జడ్జి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలికలకు అందుబాటులో ఉన్న హక్కులు, రక్షణ చర్యలు, చట్టపరమైన భద్రతలపై అవగాహన కల్పించారు. బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సత్తు రవీందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి / కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా పర్యవేక్షించారు.

## కాప్రా ప్రెస్ క్లబ్‌లో జాతీయ పతాకావిష్కరణ

### - ఘనంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కాప్రా, జనవరి 26 (వెలుతురు):** కాప్రా ప్రెస్ క్లబ్ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుషాయిగూడ ఏసీపీ వై. వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్సై సాయి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏసీపీ వెంకటరెడ్డి, సీఐ భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి తదితరులు ప్రసంగించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో మహనీయుల చేసిన త్యాగాలను వారు స్మరించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పటేల్ నరసింహ, కార్యదర్శి దుమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి యాట రాజు, సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి, బెలిదే అశోక్, వెంకటేష్, కీర్తి శీను, హరిప్రసాద్, రోజా రాణి, గంగి కృష్ణ, రామచంద్రమూర్తి, ఆంజనేయులు, రవి, మమత, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

### వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిరు సన్మానం



**మునుగోడు, జనవరి 26 (వెలుతురు):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే సదుద్దేశంతో వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంపల్లి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి సహకారంతో ఫౌండేషన్ వైస్ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందిస్తున్న ఆశా స్కాలర్షిప్ కు ఎంపికైన పదవ తరగతి విద్యార్థినులు లక్ష్మీ ప్రసన్న, యామిని, అలాగే 9వ తరగతి విద్యార్థిని సరస్వతిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బాల చెలిమి పిల్లల వికాస సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి బాలల కథల పోటీలో "చిలుక పెంపకం" అనే కథను రచించి జాతీయ స్థాయికి ఎంపికైన దాం శ్రీవల్లికి రూ.5,000/-,అలాగే చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థి పి. నిఖిల్ కు రూ.5,000/- ప్రైజ్ మనీని ప్రదానం చేశారు. గణతంత్ర దినోత్సవం శుభసందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెదిరె విజేందర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థి నిఖిల్ జిల్లా,రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో పాల్గొంటే అవసరమైన ఆర్థిక సహాయం తో పాటు చిత్రలేఖనానికి కావలసిన సామగ్రిని వెదిరె పూలమ్మ ఫౌండేషన్ తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల, పాఠశాల హెడ్మాస్టర్ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌ను వెంటనే జీహెచ్ఎంసీ లో విలీనం చేయాలి - డా. సత్యం శ్రీరంగం డిమాండ్

### - కేంద్ర వైఖరి వల్ల కంటోన్మెంట్ అభివృద్ధి ఆగిపోయిందని ఆరోపణ



**కూకట్ పల్లి జనవరి 26 వెలుతురు:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా నిలిచిపోయిందని, వెంటనే కంటోన్మెంట్ బోర్డును గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేయాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే డిమాండ్‌తో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్‌కు డా. సత్యం శ్రీరంగం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కంటోన్మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీలు ఇస్తూ నామినేటెడ్ వ్యవస్థను కొనసాగిస్తూ ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలన్నా కంటోన్మెంట్ బోర్డు నుంచి అవసరమైన ఎన్ఓసీలు పొందడం కష్టసాధ్యమవుతోందని, దాంతో ప్రాంతీయ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. అంతేకాక, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.1200 కోట్ల సర్వీస్ ఛార్జీలను విడుదల చేయకపోవడం కూడా అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో అక్కడ నివసించే ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. 2020లో జరగాల్సిన కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను నిర్వహించకుండా, బదులుగా ప్రతి సంవత్సరం ఒక్కొక్కరిని నామినేట్ చేస్తూ నామినేటెడ్ వ్యవస్థను కొనసాగించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచే చర్య అని వ్యాఖ్యానించారు. ఇదే అంశంపై స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ఎన్నికల సమయంలో విలీనం సాధిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మౌనం వహిస్తున్నారని, కంటోన్మెంట్ విలీనం అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలీనం సాధించలేకపోతే తన పదవికి రాజీనామా చేసే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. కంటోన్మెంట్ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా తక్షణ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.

## ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**కాప్రా, జనవరి 26, వెలుతురు ప్రతినిధి నిరంత్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి పాల్గొని పలు కాలనీలు, బస్తీలలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సాధనలో మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు జీహెచ్ఎంసీ కార్యాలయం, ప్రెస్ క్లబ్, శారద బస్ స్టాప్, రాధిక చౌరస్తా (కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం), శ్రీ విరాట్నగర్ కాలనీలలో నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు

## త్రివర్ణ పతాకం ఎగిరిన క్షణం.. మౌలాలిలో దేశభక్తి వెల్లువ

### - మౌలాలిలో జాతీయ పతాక ఆవిష్కరణ,అభివృద్ధి అన్ని వర్గాలకు చేరాలన్న సందేశం





**మౌలాలి, జనవరి 26 వెలుతురు:** దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 186 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మౌలాలి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మౌలాలి చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత భారతదేశంలో అభివృద్ధి అన్ని వర్గాలకు సమానంగా చేరాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొంటూ భారత ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రగతి నగర్, గణేష్ నగర్, ఆర్టీసీ కాలనీ, నిస్సి స్కూల్ పరిసరాలు, హనుమాన్ నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, హమీద్, వెంకన్న, గడ్డం సత్తన్న, మంద భాస్కర్ ఎల్లం, యూసుఫ్ , చందు వకీల్, సలీం, నరసింహ, ముక్తార్, ప్రేమ్, బెజ్జంకి చరణ్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, లక్ష్మణ్, హరీష్, నాని, అభిలాష్, నవీన్, తనీష్, పవన్, సాయి, రిషి, నీరజ్ తదితరులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## తిరుమల నగర్ కాలనీ సంక్షేమ సంఘం

# నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### - మరోసారి అధ్యక్షుడిగా పాదుపునూరి మల్లేష్ గౌడ్



**ఉప్పల్, జనవరి 26 (వెలుతురు):** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం హెచ్.బి. కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కాలనీలోని సుమారు 120 మంది సభ్యులు హాజరై, ప్రస్తుత కమిటీ చేపట్టిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాబోయే రెండేళ్ల కాలానికి (20262028) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. న్యాయ సలహాదారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, కిషోర్ పర్యవేక్షణలో నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మరోసారి అధ్యక్షుడిగా పి. మల్లేష్ గౌడ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బి.డి. దాస్, కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా అమరేంద్రబాబు, కోశాధికారిగా సుజాత, సంయుక్త కార్యదర్శులుగా శివ ప్రసాద్, కృష్ణమోహన్‌ను నియమించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి. శేఖర్, జి. వెంకటేష్‌ను ఎంపిక చేశారు. కాలనీ సలహాదారులుగా ముత్యం వెంకన్న గౌడ్, డి.ఎల్. ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు, సత్యనారాయణ, నారాయణ రావు, సదానందంలను నియమించారు. కార్యాలయ ఇన్‌చార్జిలుగా జైపాల్, శ్రీనాథ్, శ్రీనివాసరావు వ్యవహరిస్తారు. సాంస్కృతిక విభాగ బాధ్యతలను శశికళ, ఎండీ రఫీక్, శ్రీవాణి, రామచంద్ర రెడ్డి నిర్వహించనున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా రంగ సాయి, జయశంకర్, రవి ప్రభు, మురళి శ్రీధర్, విజయేందర్ రెడ్డి, శైలజ, విజయలక్ష్మి, నాగిన్, సుబ్బలక్ష్మి, సరిత, సుమతిలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీవాసుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదలే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. పాత కమిటీ చేసిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూనే, కాలనీలో మరిన్ని ఆధునిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గణతంత్ర దినోత్సవం వేళ నూతన కమిటీ ఎన్నిక జరగడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## గోవా లో గంభీర అవార్డు కి ఎంపికైన పురం సంతోష్



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 26:** గోవాలో గంబీర అవార్డుకు ఎంపికైన టైగర్ పురం సంతోష్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పట్టణ వాస్తవ్యుడు"హంజ న్యూస్ దమ్మున్న ఛానల్ ఛైర్మెన్ &పవర్ అఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ గారిని భారత దేశంలోని 29"రాష్ట్రాలల్లో పవర్ ఫుల్ యూట్యూబ్ జర్నలిస్ట్"లను ఎంపికను ఢిల్లీలో ఈ నెల 24 న నిర్ణయం చేయటమైనది. దేశ వ్యాప్తంగా "గోవా"లో "గంబీర"అవార్డు ల ప్రధానోత్సవంలో మొత్తం 200 మందినీ సెలక్ట్ చెయ్యటం జరిగింది. ఇంటర్నేషనల్ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ సీక్రెట్ NRI మీడియా సర్వేలో తెలంగాణ నుంచి 50 మందిని తీసుకోని నిర్ణయంచగా ఒకే ఒక్కడు తెలంగాణ దమ్మున్న జర్నలిస్ట్ ను నల్లగొండ జిల్లా నుంచి టైగర్ పురం సంతోష్ కుమార్ ని ఎంపిక చేయటం జరిగిందని, ఈయన ఒక్క రాష్ట్రంలోనే కాదు, దేశ, ప్రపంచ యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ మీడియాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం గట్స్ ఉన్న సీనియర్ కాబట్టి ఎంపిక చేయటం జరిగింది. వరల్డ్ లో ఎక్కడికి వెళ్లిన పాస్ పోర్ట్, వీసా అన్ని రకాల ఖర్చులను మేమే 3 యేండ్ల పాటు చూస్తామని గంబీర ఇంటర్నేషనల్"అవార్డుల కమిటీ ఛైర్మెన్నొకయ్ తెలిపారు.







**మునుగోడు 26( వెలుతురు)** మునుగోడు మండల కేంద్రంలో సోమవారం రోజు ప్రభుత్వ ప్రైవేటు వివిధ కార్యాలయాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.





### జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది



**భువనగిరి వెలుతురు జనవరి 26:** ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసినారు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుదీర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసినారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహమాన్ చిస్తీ జాతీయ పథకాన్ని ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్. కోమటిరెడ్డి మోహన్ రెడ్డి. అక్కినేనిపల్లి నరసింహారావు. మాజీ కౌన్సిలర్ లైక్ అహ్మద్. మాజీ కౌన్సిలర్ పడగల ప్రదీప్. ధర్మశాల కమిటీ చైర్మన్ మంచికంటి కృష్ణమూర్తి. పట్టణ పుర ప్రముఖులు జిల్లా గ్రంథాలయ సిబ్బంది. మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

### తిరంగా ముగ్గు సూపర్

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓ ఇంటి ముందు వేసిన తిరంగా ముగ్గు చూపరులను ఆకట్టుకుంది. పట్టణానికి చెందిన గాండ్ల రేఖ జెండా పండుగ రోజు తిరంగా ముగ్గు వేసి తనకు ఉన్న దేశభక్తిని చాటుకుంది. కాగా తిరంగా ముగ్గురు చూసిన పలువురు ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు.



# పెండింగ్ బిల్లులు చెల్లింపుకై ఎంఎల్సీ ల 24 గంటల ధర్నాకు సంపూర్ణ మద్దతు

**- తపస్ యాదాద్రి జిల్లా శాఖ**



**భువనగిరి వెలుతురు జనవరి 26:**
తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు మరియు పెండింగ్ బిల్లుల సత్వర చెల్లింపులకై తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మల్కా కొమరయ్య మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి తేది: 27-1-2026, మంగళవారం“ఇందిరా పార్క్“ దగ్గర నిర్వహించ తలపెట్టిన 24 గంటల ధర్నాకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేపాక ఉమ, ఇరుగు యాదగిరి గార్లు సయుంక్తంగా తెలియజేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు సత్వరం మంజూరు చేయాలని మరియు పీఆర్సీ అమలు చేయాలని డిమాండు చేశారు. ఎంఎల్సీ ల నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాము

# దేశాభివృద్ధికి యువత పాటుపడాలి

## - పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్

**- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**






**మునుగోడు వెలుతురు జనవరి 26 :**
మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..దేశం కోసం ప్రతి ఒక్కరు తమ సమయాన్ని కేటాయించాలని ,యువత దేశాభివృద్ధికోరకు తోడ్పడాలన్నారు..భారత రాజ్యాంగాన్ని గౌరవించలన్నారు..ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వేషాదరణ ఆకట్టుకుంది..అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్థి,పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి బిక్షం గౌడ్,గోలి రామదాసు, బొల్లు సైదులు, ముచ్చపోతుల శ్రీకాంత్,సిరిగమల్ల రమేష్,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,పెరుమాళ్ళ రాజీవ్,పెరుమాళ్ళ శ్రీరామ్ కుమార్,గంగుల కృష్ణయ్య,కట్ట నరసింహ,గాదరి దశరథ,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,ముచ్చపోతుల పవన్.పందుల పర్వతాలు,దుబ్బ భాస్కర్,అయితరాజు సత్యం, జట్టగొని వెంకన్న,రెడ్డిమళ్ళ వెంకన్న,దుబ్బ అనీల్, పెరుమాల్ల రాము,చింతపల్లి వినయ్ కుమార్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,గ్రామస్థులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ బిజెపి కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన అధ్యక్షరాలు

**చౌటుప్పల్ వెలుతురు జనవరి 26:**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ వలిగొండ రోడ్డు లో గల కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బిజెపి పుర అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ త్రివర్ణ పతాకం ఎగరవేసినారు. ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల పుణ్యఫలం యొక్క జెండా పండుగ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి మునగాల తిరుపతిరెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆలే చిరంజీవి బాతరాజు సాయిలు తడక సురేఖ కడారి ఐలయ్య గోషిక పురుషోత్తం గుండెబోయిన వేణు వంగాల రమాకాంత్ కంచర్ల వెంకట్ రెడ్డి పంతంగి రంజిత్ కుమార్ బుద్ద సురేష్ మల్లిగే రవి నరేందర్ గోశిక మురళి పార్టీ సీనియర్ నాయకులు బూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రంలో క్రీడోత్సవాలు





**నారాయణపురం వెలుతురు జనవరి 26:**
సంస్థాన్ నారాయణపురంలో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో క్రీడోత్సవాలు నిర్వహించారు. విజేతలకు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి బహుమతులు సోమవారం అందజేసి ప్రసంగించారు. మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని సాధించాలని సూచించారు. కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయించి నిర్వహిస్తున్నందుకు పురస్కార గ్రహీత ఏఎస్ నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి కుట్టు శిక్షణ కేంద్రం శిక్షకురాలు వినోద అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించి 20, వేలు ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**



ఇటీవలే రాజీవ్ నగర్ డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న సావిత్రి, షేక్ ఫారూఖ్, ఇద్దరూ అనారోగ్యంతో మరణించడం జరిగింది స్థానిక నాయకుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి ధైర్యం చెప్పి ప్రగడ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించి, సావిత్రి కుటుంబానికి,15000, షేక్ ఫారుక్ కుటుంబానికి,5000 ఆర్థిక సహాయం అందజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు,సలీం, జూలూరి సుధాకర్, పిడుగు సాయిబాబా,కాంగ్రెస్ అభ్యర్థి,మదినం బుషమ్మ దుర్గయ్య,నర్సుల మహేష్,బల్ల శ్రీనివాస్, పండు శ్రీకాంత్, మున్ను, శశి, విజయ్, యూత్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- టిడబ్ల్యూజేఏఫ్ ( హెచ్-2843) యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ**





**ఖమ్మం వెలుతురు జనవరి 26:**
ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, 1950 జనవరి 26 తేదీ రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ గణతంత్ర దేశంగా మారింది. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం తేదీ కావున ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని దేశంలో మహనీయులు మేధావులు నిర్ణయించారు. ఆనాటి నుండి మన భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాసామ్యంకు ప్రాధాన్యత పై సందేశం ఇచ్చారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారత పౌరుడు గౌరవించాలని, ఇదే సమయంలో దేశ అభివృద్ధికి పాటుపడలని ఆయన పిలుపునిచ్చారు. దేశం లో నల్గొవా స్తంభంగా మీడియా ఉందని సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి, నానబాల రామ కృష్ణ, ఖమ్మం జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్, టీ.బీ.జె.ఎ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టీ.బీ.జె.ఎ జిల్లా కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, నగర ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా, కార్యదర్శి నాయిని స్వాతి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను, ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం, ఈ.సి రాంబాబు,పాగాయోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్, కుమార్, కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ, వి.నరేష్, పి.సంతోష్ కుమార్, టి.రామక్రిష్ణ, కె.నాగరాజు, సి.హెచ్.పూర్ణ చందర్, అల్లావుద్దీన్, మధు.బంక, ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**- తిరుమలగిరి మండల ఎంఇఓ, జిల్లా ఉత్తమ ఎంఇఓ గా ఎంపికైనా కోన మంచాలి శ్రీనివాస్.**



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ జనవరి.26:**
తిరుమలగిరి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి యువత నుండి పసుపులేటి కృష్ణ నిర్వహిస్తున్నటువంటి సుభాష్ చంద్రబోస్ యువజన కమిటీ ఆధ్వర్యంలో తిరుమలగిరి గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకున్న ప్రతి ఒక్కరి చేత గత 30 సంవత్సరాలుగా రాష్ట్ర,జిల్లా,మండల గ్రామ, ప్రజా ప్రతినిధుల చేత,జాతీయ జెండా ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈరోజు జరిగినటువంటి జెండావిష్కరణ కార్యక్రమంలో తిరుమలగిరి మండల పాఠశాలల అభివృద్ధిలో మరియు జడ్.పి.హెచ్.ఎస్ గ్రామ హెడ్మాస్టర్ గా సేవలందిస్తున్నటువంటి మండల ఎంఈఓ కోన మంచిలి శ్రీనివాస్ గారు జిల్లా ఉత్తమ ఎంఈఓ ఎన్నికైనందుకు వారిచే సుభాష్ చంద్రబోస్ దగ్గర వారిని మండల ప్రజల సమక్షంలో శాలువాతో గ్రామ ప్రథమ పౌరురాలు పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ మరియు దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిరెడ్డిచే సన్మానం చేపించి జాతీయ జెండా ఆవిష్కరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, దేవస్థానచైర్మన్ శాగమ్ నాగిరెడ్డి, జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, మాజీ సర్పంచ్ పిడిగం నాగయ్య,సొసైటీ చైర్మన్ పిట్టల కృష్ణ, చవ్వానసర్ రెడ్డి, రిటైర్డ్ పి ఈ టి పి జి నరసింహారావు,చీదల్ల లింగయ్య,మిట్టపల్లి శివకుమార్, ఎస్ కే. సుభాని,మహేశ్వరం రాంబాబు, నర్సింగ్ వెంకన్న,ఈగల ఎల్లయ్య, అనుముల అంజి,సోమయ్య, సత్యనారాయణ,నాసరయ్య, వరద పాక కళమ్మ,నాగేండ్ల భాస్కర్ రెడ్డి, అక్రమ్,వార్డు మెంబర్లు ఎస్ కే రహీం,వెంకటయ్య, కటికర్ల సౌందర్య, ఇరిగి గోపి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పత్రికా విలేకరులు, తిరుమలగిరి ప్రజలు, మహిళలు, తిరుమలగిరి యువత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన ప్రభుత్వ సలహాదారుడు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**
77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ విక్టర్**



















**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**
77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల శకటాలను తిలకించిన అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి , వివిధ శాఖల లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవోలు పార్థ నరసింహా రెడ్డి, వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

# కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**
కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో సోమవారం నాడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్,సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్, గడ్డం మీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, తది తరులు పాల్గొన్నారు.

# అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగం

**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్**



**అమరావతి,జనవరి26( వెలుతురు):**

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను, న్యాయం, స్వేచ్ఛను అందించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సోదర భావంతో ఐక్యతను చాటుదాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పాటుపడదాం' అని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'దేశభక్తి స్ఫూర్తి, జాతీయ గర్వంతో నిండిన గణతంత్ర దినోత్సవం మన అద్భుతమైన చరిత్రను గుర్తు చేస్తుంది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ఎల్లప్పుడూ మనల్ని నడిపిస్తాయన్నారు. స్వేచ్ఛను ఆస్వాదిద్దామని.. కానీ దాని కోసం చేసిన త్యాగాలను ఎప్పటికీ మర్చిపోవద్దని ఆయన సూచించారు. గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని, నవ భారతావనిలో భాగస్వామ్యం కావాలని మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. 'మన దేశం మన గర్వం. భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కులను కాపాడుతూ, గౌరవిస్తూ బాధ్యత గల పౌరులుగా మెలగాలి. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. శాంతి, సౌభాగ్యాల భారతావని కోసం మనమంతా పునరంకితమవుదాం. గణతంత్ర భారతాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేద్దాం' అని మంత్రి పిలుపునిచ్చారు.

# ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్**

**తిరుపతి, జనవరి26( వెలుతురు):**

శేషాచలం అడవులలో ఎర్రచందనం అక్రమ రవాణా జీరో ఫెల్లింగ్ దిశగా ముందుకు వెళ్లాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ సూచించారు. తిరుపతి కపిలతీర్థం వద్ద ఉన్న టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు ఎక్కువగా నమోదయ్యాయని, ఇందుకు సిబ్బంది శ్రమ ఎక్కువగానే ఉందన్నారు. టాస్క్ ఫోర్స్ కు లక్ష్యం శేషాచలం అడవుల్లో ఒక్క చెట్టు కూడా స్మగ్లర్లు నరకకుండా పూర్తిగా అదుపు చేయడానికి సమిష్టిగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. కానిస్టేబుల్ ఎన్.నారాయణకు ఉత్కృష్ట సేవా పతకాన్ని అందజేశారు. పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ కులశేఖర్, డీఎస్పీలు ఎండీ షరీఫ్, శ్రీనివాసరెడ్డి, ఎసీఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సాయిగిరిధర్, సీఐ ఖాదర్ బాషా, ఎస్ఐ ఎండీ రఫీ, ఆర్ఎస్ఐలు లింగాధర్, వినోద్ కుమార్, విష్ణువర్ధన్, మురళీధర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సీసాలతో దాడి చేసి యువకుడి హత్య

**విశాఖపట్టణం, జనవరి26( వెలుతురు):**

విశాఖ నగరంలోని మేఘాద్రిగడ్డ వద్ద ఓ యువకుడిని దుండగులు దారుణహత్య చేశారు. యువకుడి ముఖంపై మద్యం సీసాలతో దాడి చేసి దారుణంగా చంపారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ఆదివారం రాత్రి మేఘాద్రి గడ్డ వద్ద కొందరు పార్టీ చేసుకున్నట్లు గుర్తించారు. మఅతుడిని గుంటూరుకు చెందిన కల్యాణ్ చక్రవర్తిగా నిర్ధారించారు. పాతకక్షలతోనే హత్య జరిగినట్లు తెలుసుకున్నారు. ఇద్దరు అనుమానితులు మనోజ్, వినోద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆరోగ్య కేంద్ర సిబ్బందికి ఉత్తమ సేవా అవార్డులు




**కాకినాడ, జనవరి26( వెలుతురు):**

నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలకు, ఎల్ డి కంప్యూటర్ ఆపరేటర్‌కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలలో భాగంగా నాగులపల్లి పిహెచ్సి ఏఎన్ఎంకు పి అరుణ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్, బషీర్ బేగం, ఎల్ డి కంప్యూటర్ ఆపరేటర్ శమ్ములకు కాకినాడ జిల్లా డి ఎం హెచ్ ఓ చలమయ్య చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కార అవార్డు అందుకున్నారు.

# గణతంత్ర వేడుకల్లో విషాదం

**- గుండెపోటుతో ఎస్ఐ మృతి**

**ముంబై, జనవరి26( వెలుతురు):**

మహారాష్ట్రలోని ధరాశివ్ జిల్లాలో రిపబ్లిక్ వేడుకల సందర్భంగా సోమవారంనాడు విషాద ఘటన చోటుచేసుకుంది. జెండా ఆవిష్కరణ జరుగుతుండగా విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్ జాదవ్ గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన సిబ్బంది ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసింది. ధరాశివ్ జిల్లా ఉమర్గా టౌన్‌లో గణతంత్ర వేడుకలు జరుగుతుండగా మోహన్ జాదవ్ గుండెపోటుతో కన్నుమూసినట్టు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. జాతీయపతాకానికి అధికారులు, సిబ్బందితో కలిసి వందనం చేస్తుండగా అకస్మాత్తుగా ఆయన గుండెపోటుతో వెనక్కి పడిపోయారని, దీంతో తలకు తీవ్రగాయమైందని తెలిపింది. వెంటనే సిబ్బంది ఆయనను ఉమర్గాలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని పేర్కొంది. గుండెపోటుతో ఆయన మరణించినట్టు ప్రాథమిక సమాచారంలో వెల్లడైంది.

# ట్యాక్స్ లో భారీ మార్పులు ఆప్షనల్ జాయింట్ టాక్సేషన్

**న్యూఢిల్లీ, జనవరి26( వెలుతురు):**

మరికొద్ది రోజుల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతోంది.. ఇప్పటికే బడ్జెట్ కు సంబంధించిన కేటాయింపులు.. ఇతర వ్యవహారాలు పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జాతీయ మీడియాలో బడ్జెట్ కు సంబంధించి ఒక కథనం ప్రసారమవుతోంది.ఈసారి బడ్జెట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానాన్ని తెరపైకి తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. మనదేశంలో పన్ను వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో 2020 నుంచి అనేక రకాల మార్పులు తీసుకొస్తున్నారు. 2026 బడ్జెట్లో మాత్రం వివాహితుల కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్తగా "ఆప్షనల్ జాయింట్ టాక్సేషన్ ను తెరపైకి తీసుకురానుంది. ఇప్పటివరకు భార్యాభర్తలు ఒకవేళ ఇద్దరు ఉద్యోగస్తులై.. లేదా భారీగా సంపాదించే వాళ్ళు అయితే.. వారు విడివిడిగా ప్రభుత్వానికి ట్యాక్స్ లు చెల్లిస్తున్నారు. 2026 బడ్జెట్లో మాత్రం కేంద్రం కొత్త ప్రతిపాదన తీసుకొస్తోంది. ఆలూ మగలను ఆర్థిక యూనిట్ గా పరిగణిస్తోంది.




భార్యాభర్తలు ఇద్దరు సంపాదిస్తే.. దానిని వారిద్దరూ తమ ఉమ్మడి ఆదాయంగా ప్రకటించవచ్చు. దానిపై పన్ను ను చెల్లించవచ్చు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలలో ఈ విధానం అమల్లో ఉంది. మన దేశంలో కూడా ఇలాంటి విధానాన్ని అమలు చేస్తే పన్ను చెల్లించే వారు తమ ఆర్థిక ప్రణాళికను మరిత సమర్థవంతంగా రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది.ఈ విధాన గనక అమలులోకి వస్తే భార్యాభర్తల ఉమ్మడి పన్ను మినహాయింపు పరిమితి పెరుగుతూ ఉంటుంది. విడివిడిగా ఉన్నప్పుడు లభించే మినహాయింపుల కంటే.. సంయుక్తంగా ఫైల్ చేసినప్పుడు ఒకేసారి భారీగా మినహాయింపు లభిస్తుంది. దీనివల్ల దంపతుల మీద పన్ను భారం తగ్గుతుంది. అంతేకాదు ఒకే ఐ టి ఆర్ దాఖలు చేయడానికి అవకాశం ఉంటుంది..జాయింట్ ట్యాక్స్ విధానం వల్ల వేతన జీవులకు ప్రామాణిక మినహాయింపులు, ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. ఈ విధానం మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరంలాగా మారుతుంది. భార్య లేదా భర్త మాత్రమే సంపాదించే కుటుంబాలకు మెరుగైన ప్రయోజనం కలిగిస్తుంది. జాయింట్ ఫైలింగ్ వల్ల పన్ను స్లాబ్ రేటు తగ్గుతూ ఉంటుంది. నీతో పాటు పొదుపు పెరిగే అవకాశం ఉంటుంది. అంతేకాదు కుటుంబాల చేతిలో ఖర్చు చేసుకోవడానికి నగదు భారీగా ఉంటుంది. తద్వారా వినియోగ వ్యవస్థ పెరిగిపోయి.. దేశ ఆర్థిక రంగానికి శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ట్రంప్ కు ఈయూ షాక్

**న్యూఢిల్లీ, జనవరి26( వెలుతురు):**

గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడి వైఖరితో యురోపియన్ యూనియన్(ఈయూ) దేశాలు ఆగ్రహంగా ఉన్నాయి. ఏడాదిగా ట్రంప్ టారిఫ్‌లు, అవమానాలు భరిస్తూ వచ్చిన యురోపియన్ యూనియన్ దేశాధినేతలు.. ఇక సహించేది లేదని షాక్ ఇచ్చారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని హోల్డ్‌లో పెట్టాలని నిర్ణయించారు. ఇదే సమయంలో భారత్‌తో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపుగా చివరి దశకు వచ్చినట్లు తెలుస్తోంది. వివరాలు ఇంకా బహిర్గతం కాలేదు, కానీ గణతంత్ర దినోత్సవం రోజు సంతకం జరిగే అవకాశం ఉంది. ప్రపంచం ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈయూపై కఠినంగా ఉన్నారు. తమతో ఒప్పందాలు చేసుకునేవారు అమెరికా నియమాలకు లొంగాలని, లేకపోతే భారీ సుంకాలు భరించాలని హెచ్చరిస్తున్నాడు. ఇటీవల విడుదల చేసిన కొత్త మ్యాప్‌లో వెనెజువెలా, కెనడా, గ్రీన్‌లాండ్‌ను అమెరికా భూభాగంగా చూపించడం వివాదాస్పదం. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మాక్రోన్ గ్రీన్‌లాండ్‌పై సూచనలు చేస్తే, ట్రంప్ ఫ్రెంచ్ వైన్, షాంపెయిన్‌పై 200% టారిఫ్‌లు విధించాడు. మాక్రోన్ ప్రతీకారంగా ట్రంప్ సందేశాలు లీక్ చేశాడు. ప్రపంచ శాంతి ఫోరమ్‌లో ఫ్రాన్స్ చేరకపోవడంపై



ట్రంప్ 'ఎంతకైనా చేరకపోతే ఎంత' అని ఎద్దలించాడు.ఈయూ అమెరికాతో ఉన్న వాణిజ్య చర్చలను ఆపేసింది. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ భారత్‌ను వేగవంతమైన ఆర్థిక శక్తిగా ప్రశంసించి, తక్షణం వాణిజ్య ఒప్పందం చేసుకుంటామని ప్రకటించింది. ట్రంప్ మొదటి పాలనలో భారత్‌తో సఖ్యతగా ఉన్నాడు. ఇప్పుడు 'రష్యాతో మిత్రత్వం'పై కోపంగా ఉన్నాడు. భారత్‌పై రివేంజ్ తీర్చుకోవాలని ఇంటీవల చెప్పాడు. భారత్ ఈయూ డీల్‌ను స్వీకరిస్తే అమెరికా టార్గెట్ చేసే అవకాశం ఉంది. భారత్ అమెరికా ఒప్పందాలను పక్కనపెట్టి స్వప్రయోజనాలు కాపాడుకోవాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు గ్రీన్‌లాండ్ తర్వాత ట్రంప్ కన్ను పడినది హిందూమహా సముద్రంలోని చిన్న ద్వీపం డెగో గార్సియాపై పడింది. బ్రిటన్ ఆధీనంలో ఉండే ఈ ఐలాండ్‌పై అమెరికా ఆక్రమణ ప్రణాళికలు రహస్యంగా జరుగుతున్నాయని సమాచారం. భారత్ మారిషస్‌కు దీన్ని బదిలీ చేయాలని ప్రయత్నిస్తోంది, అభివృద్ధికి సహకరిస్తోంది. ట్రంప్ దీన్ని అడ్డుకోవాలనుకుంటున్నాడు, బ్రిటన్ 'తలతిక్క నిర్ణయం' తీసుకుందని ఆరోపిస్తున్నాడు. ఇది భారత్?మారిషస్ సంబంధాలను ప్రభావితం చేసే అవకాశం.ఈయూ ఆత్మగౌరవాన్ని ప్రయోరిటీ చేసి భారత్‌తో ముందుకు సాగుతోంది. అమెరికా ఒత్తిళ్లను తిరస్కరిస్తూ. భారత్ వివాదాలకు దూరంగా ఉంటూ ఈయూ వంటి పెద్ద మార్కెట్‌తో బలోపేతం కావాలనుకుంటోంది. ట్రంప్ విధానాలు ప్రపంచ వాణిజ్యాన్ని మార్పు చేయవచ్చు, కానీ ఈయూ?భారత్ డీల్ విజయవంతమైతే అమెరికా ఒక్కటే కాకుండా ఇతర దేశాలకు మార్గదర్శకం అవుతుంది. భవిష్యత్తులో ఈ ఉద్రిక్తతలు భారత్ విదేశాంగ వ్యూహాన్ని రూపొందిస్తాయి.

# కదులుతున్న సింగరేణి డొంక



**హైదరాబాద్, జనవరి26( వెలుతురు):**

తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు ఒక పెద్ద కుదుపుకు కారణమైంది.తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి కాలరీస్ చుట్టూ ముసురుకున్న అవినీతి ఆరోపణలు పెను దుమారం రేపుతున్నాయి. సింగరేణిలో జరుగుతున్న టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఈ మొత్తం వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కుంభకోణంలో ప్రధానంగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను హరీశ్ రావు ఎండగట్టారు. గతంలో లేని విధంగా, కేవలం తమకు కావలసిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టేందుకే ఈ నిబంధనను తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. జనవరి 2025లో భూపాలపల్లి పనుల కోసం జారీ చేసిన టెండర్లలో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేదని, అప్పుడు అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకే టెండర్లు ఖరారయ్యాయని ఆయన గుర్తు చేశారు. మూడు నెలల వ్యవధిలోనే, అంటే మే 2025లో నిబంధనలను మార్చి కొత్త టెండర్లు జారీ చేయడంలోని అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్‌స్ట్రక్షన్స్' లబ్ధి పొందిందని హరీశ్ రావు స్పష్టం చేశారు.నైనీ బ్లాక్ టెండర్లను ప్రభుత్వం రద్దు చేయడమే అక్కడ అక్రమాలు జరిగాయనడానికి నిలువెత్తు నిదర్శనమని హరీశ్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన వారికే కాంట్రాక్టులు దక్కేలా నిబంధనలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన మూడు ప్రధాన అంశాలను ఆయన లేవనెత్తారు. ఈ కుంభకోణానికి బాధ్యులు ఎవరు?, దీని వల్ల సింగరేణికి, ప్రభుత్వానికి జరిగిన నష్టం ఎంత?, ఈ వ్యవహారంలో వ్యక్తిగతంగా లబ్ధి పొందిన వారెవరు? లాంటి అంశాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ నిర్వహణ బాధ్యతలను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు, చివరకు విచారణ డిమాండ్ల దాకా వెళ్లాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఈ అంశంపై మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఒడిశాలో సింగరేణికి కేటాయించిన నైని బొగ్గు గని తవ్వకాల కోసం పిలిచిన టెండర్లలో నిబంధనలను ఒకరికి అనుకూలంగా మార్చారనేది ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఒక ప్రముఖ మీడియా సంస్థ అధిపతి అల్లుడికి చెందిన సంస్థకు ఈ కాంట్రాక్ట్ దక్కేలా చేస్తున్నారని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. 'సైట్ విజిట్' నిబంధనను సాకుగా చూపి అర్హత ఉన్న సంస్థలను తప్పించారని విపక్షాలు ఆరోపించాయిఈ ఆరోపణలు వెల్లువెత్తిన వెంటనే అప్రమత్తమైన భట్టి విక్రమార్క, ప్రభుత్వంపై ఎటువంటి మచ్చ పడకూడదనే ఉద్దేశంతో ఆ టెండర్లను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ విమర్శలపై ధీటుగా స్పందించారు. కేవలం తాజా టెండర్లే కాకుండా, 2014 నుంచి సింగరేణిలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులన్నింటిపై విచారణ జరిపించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. "దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాయాల్సిన అవసరం లేదు. మాకు లేఖ రాస్తే చాలు, గత పదేళ్లలో జరిగిన ప్రతి వ్యవహారంపై సమగ్ర విచారణ చేయిస్తాం" అని భట్టి సవాల్ విసిరారు.ఈ వివాదంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు సృజన్ రెడ్డి. ఆయనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం ఉందని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను భట్టి తీవ్రంగా ఖండించారు. సృజన్ రెడ్డికి, రేవంత్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, అసలు వాస్తవాలను బయటపెట్టారు. సృజన్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అల్లుడని భట్టి వెల్లడించారు. ఆయన ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని, సొంత పార్టీ నేత అల్లుడిపైనే బీఆర్ఎస్ బురద జల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.టెండర్లలో అక్రమాలకు తావిచ్చేలా ఉన్న 'సైట్ విజిట్' నిబంధనపై భట్టి క్లారిటీ ఇచ్చారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని భట్టి పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాం నుంచే ఈ నిబంధన అమల్లో ఉందని, గతంలో జరిగిన కేటాయింపుల్లోనూ ఇదే పద్ధతి అనుసరించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.సింగరేణి బొగ్గు గనుల వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక టెండర్ రద్దుతో ముగిసిపోయేలా కనిపించడం లేదు. 2014 నుంచి జరిగిన కేటాయింపులపై విచారణకు ప్రభుత్వం సిద్ధమనడం ద్వారా బంతిని ఇప్పుడు బీఆర్ఎస్ కోర్టులోకి నెట్టింది. ఒకవేళ విచారణ జరిగితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలలోని లోపాలు కూడా బయటపడే అవకాశం ఉంది. మొత్తానికి, సింగరేణి బొగ్గు గనుల సెగ తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కించబోతోంది.కేవలం టెండర్ల అక్రమాలే కాకుండా, సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం మోసానికి పాల్పడిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సింగరేణికి సుమారు రూ. 6,900 కోట్ల లాభాలు వచ్చినప్పటికీ, ఆ లెక్కలను ప్రభుత్వం దాచిపెట్టిందని ఆరోపించారు. లాభాలను తక్కువ చేసి చూపడం ద్వారా కార్మికులకు దక్కాల్సిన బోనస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించిందని ఆయన విమర్శించారు.సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం, ఇంత పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకరించుకుంటూ సింగరేణిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వెంటనే స్పందించాలని, అప్పుడే నిజానిజాలు బయటకు వస్తాయని డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసలు విషయాలను పక్కన పెట్టి, సంబంధం లేని పత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో జారీ చేసిన అన్ని టెండర్లను రద్దు చేయాలని, తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆయన పట్టుబట్టారు. ఈ ఆరోపణలతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.



వెలుతురు

cinema

# నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్

## జూన్ 25న విడుదల చేసేలా ప్లాన్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది. తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రవి బస్రూర్ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, ఇందులో కథానాయికగా రుక్మిణి వసంత్, కీలక పాత్రలో అనిల్ కపూర్ కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది. జూన్ 25 సినిమాని విడుదల చేసే ప్లాన్ చేస్తున్నారు.




# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ

మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.








## తరుణ్ భాస్కర్ ఓం శాంతి శాంతి శాంతిః


తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహంకారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ 'ఓం శాంతి శాంతి శాంతిః'. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న థియేటర్లలోకి రానుంది.

## 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్

టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'. విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహామాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.





## మయసభ 30న విడుదల




'తుంబాడ్' వంటి వైవిధ్యమైన కథతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన దర్శకుడు రాహి అనిల్ బార్వే. ఇప్పుడు మరో సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆయన దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మయసభ'. జావేద్ జాఫ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'బంగారం వేటకు మీకు స్వాగతం' అంటూ చిత్ర బృందం విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వీణా జామ్కర్, దీపక్ దామ్లే తదితరులు నటిస్తున్నారు.

# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా: రష్మిక

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్ట్రాటజీగా కనిపిస్తోంది.



# చిత్రపరిశ్రమకు వచ్చే వారిని ప్రోత్సహించాలి

### ఇక్కడ కాస్ట్ కౌచింగ్ అంటూ ఏదీ లేదు

సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి పనిచేస్తానని ఏ ఆడబిడ్డ, మగబిడ్డ అయినా అంటే వారిని ప్రోత్సహించి పంపాలని, తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్పదని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. జీవితాంతం ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' భారీ విజయాన్ని అందుకుని రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో చిరంజీవి మాట్లాడారు. మళ్లీ విజయోత్సవాలను జరుపుకొనే వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత దర్శకుడు అనిల్ రావిపూడికి దక్కుతుంది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా టీమ్ విజయానందాన్ని అనుభవిస్తుంటే, నాకూ సంతోషంగా ఉంది. అనిల్‌ను చూస్తుంటే రాఘవేంద్రరావుగారు గుర్తుకు వచ్చేవారు. రోజూ సెట్‌లో వినోదాన్ని పంచేవారు. ఈ మూవీ షూటింగ్‌కు వెళుతుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ప్రతి సినిమా కష్టపడి పనిచేస్తాం. కానీ, కొన్ని సినిమా ఫలితాలు ఉత్సాహాన్ని ఇస్తాయి. అలాంటిదే ఈ మూవీ. ఈ సంక్రాంతికి దాదాపు అన్ని సినిమాలను ఆదరించారు. సినిమాలో వెంకీ ఉండాలని కోరుకున్నా. దాన్ని అనిల్ సాకారం చేశాడు. ఎంత పెద్ద స్టార్‌నైనా హ్యాండిల్ చేసే సామర్థ్యం అనిల్ రావిపూడికి ఉంది. మళ్లీ అనిల్‌తో చేసే అవకాశం మా ఇద్దరిలో ఎవరికి వస్తుందో చూడాలి.' ఇక నా కుమార్తె ఇండస్ట్రీలోకి వస్తానంటే ప్రోత్సహించిన తొలి వ్యక్తి మా అబ్బాయి రామ్‌చరణ్. 'రంగస్థలం' కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసింది. కష్టం ఒక్కటే




ఆయుధమని తెలుసుకున్న వ్యక్తి నా కుమార్తె సుస్మిత. సినీ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితాన్నే ఇస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలన్నారు.. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు. నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది. ఇందులో చేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో ఉత్సాహంగా నటించారు. నయనతార సినిమాలో చేయడమే కాదు, ప్రమోషన్స్ కూడా చేసింది. ఆ మెరిట్ కూడా అనిల్‌కే దక్కుతుంది. సినిమా పరుగులు పెట్టడానికి ఎడిటర్ తమ్మిరాజు కారణం. ఇటీవల ఒకామె మాట్లాడిన వీడియో చూసి, భావోద్వేగానికి గురయ్యా. 'ఏమయ్యా.. చిరంజీవి ఎప్పటి నుంచో కష్టపడుతూనే ఉన్నావు. మమ్మల్ని ఆనందింపజేయడానికి ఓపిక ఉన్నా లేకపోయినా ఇప్పటికీ అలాగే పనిచేస్తున్నావు. డబ్బుల కోసం నువ్వు పనిచేస్తున్నావని నేను అనుకోను. నువ్వు ఇలా కష్టపడుతుంటే నాకు బాధగా ఉంది' అని అన్నారు. నిజంగా ఆ తల్లికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు చెబుతున్నా. చిరంజీవి మమ్మల్ని అలరించాలనే కోరుకునే మీ పాజిటివ్ ఎనర్జీ నుంచే నాకు ఈ శక్తి వస్తోంది. ఈ జన్మ ఉన్నంత వరకూ మిమ్మల్ని అలరిస్తూనే ఉంటాను అని చిరంజీవి అన్నారు.

## దోమకొండ ఉత్తమ ఎం పి డి ఓ గా ప్రవీణ్ కుమార్ ఎంపిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ఎం పి డి ఓ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ అవార్డుకు ఎంపికైనారు.సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ విక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## కామారెడ్డిలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

**- కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**

భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నాడు కామారెడ్డి పట్టణంలో వేడుకలు అంబరాన్నంటాయి. కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయం మరియు కాంగ్రెస్ భవన్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, తాజా మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇంచార్జిలు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే పునాదులపై నిర్మితమైన మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందనిగణతంత్ర దినోత్సవం మన ఆత్మగౌరవ ప్రతీక. కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతోందన్నారు. వార్డు ఇన్చార్జిలు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించాలన్నారు.

## కామారెడ్డి నందిసేన గణేష్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**

77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు కామారెడ్డి పట్టణంలోని పంచముఖి కాలనీలో నందిసేన గణేష్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక మంది కాలనీవాసులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణకు వచ్చిన కాలనీవాసులందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి నందిసేన గణేష్ యూత్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ ఆర్ హై స్కూల్ లో ఘనంగా 77 వ గణతంత్ర ఉత్సవాలు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 26**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మర్రి ఆర్ ఆర్ హై స్కూల్ లో సోమవారం నాడు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.పిల్లల ఆటలు,పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ రాంరెడ్డి, సునీల్ రెడ్డి,లక్ష్మీరాజం, గోపరాజు,రామచంద్రం, రాణి,విజయరాణి, రేఖ,మౌనిక తో పాటు పాఠశాల బృందం పాల్గొన్నారు.

## మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ ల పే స్కేల్ నూ సవరించాలి




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**

నారాయణఖేడ్ పట్టణంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని తెలంగాణ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ రాష్ట్ర అడహక్ కమిటీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి గారిని కలిసి విజ్ఞప్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెండు వేలమంది వార్డ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల అమలులో, మున్సిపాలిటీల రెవెన్యూ పెంచడంలో వార్డ్ ఆఫీసర్స్ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, గ్రూప్ -4 ద్వారా నియమితులైన వార్డ్ ఆఫీసర్స్ కి జూనియర్ అసిస్టెంట్స్ పే స్కేల్ కల్పించడానికి, ఇట్టి విషయాన్నీ పరిష్కారం చూపడానికి చొరవ చూపాలని కోరగా ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి గారిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్ రాష్ట్ర అడహక్ కమిటీ బాధ్యులు మఠం శివానంద స్వామి, సదాశివపేట, నారాయణఖేడ్ వార్డ్ ఆఫీసర్స్ కో ఆర్డినేటర్స్ నీరజ్ కుమార్, రుక్మారెడ్డి లు, ఆయా మున్సిపాలిటీల వార్డ్ అధికారులు పాల్గొన్నారు.

## రావి ఆకుపై జాతీయ గీతం అక్షరాలు

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**



సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వినూత్న తరహాలో రావి ఆకుపై జాతీయ గీతాన్ని తెలుగు భాష అక్షరాలతో రాసి ఆవిష్కరించారు. భారతదేశంలో నా జన్మభూమి, మనమంతా భారతీయులం అనే నినాదంతో, ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# గోపా నూతన కార్యవర్గం మంజీరా నదిలా సాగాలి

## - డాక్టర్ బండి సాయన్న గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు









**సంగారెడ్డి వెలుతురు జనవరి 26:**

సోమవారం రోజున ఉదయం 10 గంటలకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (" గోపా ") సంగారెడ్డి జిల్లాలో గోపా సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశం నూతన కార్యవర్గ ఎంపిక ప్రమాణ స్వీకారోత్సవం. ఈ కార్యక్రమానికి సార ప్రభాకర్ గౌడ్ సభాధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా " గోపా "రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి కుటుంబంలో ఉన్న వారంతా ఉన్నత చదువులు చదవాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి జీవనోపాధి అవకాశాలను అందించడానికి సూచనలు ఇవ్వడానికి " గోపా " అవకాశాలను వివరిస్తూ, సహాకరిస్తూ, తోడ్పాటు అందిస్తుందని వివరించారు. " గోపా " లో సభ్యులు గా చేరిన ప్రతీ సభ్యునికి " సుప్రజా హాస్పిటల్ నాగోల్ హైదరాబాద్ " వారి సహకారంతో 30% డిస్కౌంట్ తో కూడిన హెల్త్ కార్డ్ సౌకర్యం కూడా కల్పిస్తుందని వివరించారు. ఇంకా రాబోయే కాలంలో భవన నిర్మాణం చేపట్టబోతున్నామని, తద్వారా గౌడ్ లకు సంబంధించిన ప్రతి అంశాన్ని సేకరించి తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఉపాధ్యక్షులు చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ సర్టిఫికెట్లలో పేరు చివర గౌడ్ అని లేనప్పటికీ పేరు తెలియజేస్తున్నప్పుడు, పేరు చివర గౌడ్ అని తెలియచేయాలని, తద్వారా వివిధ శాఖలలో పని చేస్తున్న మన వారు మనకు ప్రత్యేక అవకాశాన్ని ఇస్తూ సహాకరిస్తారని, అలాగే అన్ని రకాల సర్వీసులు, సేవలు మనవారి ద్వారా నే ఉపయోగించుకోవాలని తద్వారా ఐక్యత అభివృద్ధికి అవకాశాలు మెరుగవుతాయని తెలియజేయడం జరిగినది. మరొక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ నాటి సమావేశంలో జిల్లా సభ్యుల సమక్షంలో ఎన్నికైన నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ప్రకటించడం జరిగినది. ఈ నాటి నూతన కమిటీ సభ్యులలో ముఖ్యంగా ఎన్నికైన వారు ముఖ్య సలహాదారునిగా, పూసల లింగా గౌడ్, జిల్లా అధ్యక్షులుగా సార ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా, డాక్టర్ కే రాజు గౌడ్, కోశాధికారిగా శంకరి వెంకట్ స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు గా, రాం చందర్ గౌడ్, రాములు గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా చెన్న గౌడ్, సంయుక్త కార్యదర్శి గా విట్టల్ గౌడ్ లను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగినది.

## ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజెద్, చంద్ పాషా, మహ్మద్ మజార్, సజీద్, ముజీబ్ ఖాన్,అబ్దుల్లా ఉస్మాన్, షేక్ ఫయాజ్, మోయిన్, నెహాల్, మొహ్సిన్, మొయిన్ మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శివ స్వాముల శోభాయాత్రలో పాల్గొనండి



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో ఈనెల 28 తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న శివ స్వాముల శోభాయాత్రలో శివస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నారాయణఖేడ్ పట్టణ కాశీనాథ్ ఆలయ గురుస్వాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించే నేపథ్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లే ఈ సంవత్సరం కూడా మంగళ పేట్ భవాని టెంపుల్ నుండి శివాజీ మహారాజ్ చౌరస్తా మీదుగా కాశీనాథ్ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగుతుందని చెప్పారు. అనంతరం చారిత్రాత్మకమైన కాశీనాథ్ ఆలయంలో శివ స్వాముల, భక్తులచే విశ్వనాథ స్వామికి లింగాభిషేకం, అనంతరం మహారాజుల,గురువుల ప్రవచ కార్యక్రమం ఉంటుందన్నారు.కార్యక్రమంలో భక్తులు, నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాల శివ స్వాములు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో శివ స్వాముల శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ అధికారులకు జిల్లా స్థాయి ప్రశంసలు

**- ఉత్తమ సేవలకు సీఐ శివలింగం, ఎస్ఐ వినయ్ కుమార్, ఏమార్వో దశరథ్‌కు సన్మానం....**







**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ టౌన్ ఎస్ఐ కె. వినయ్ కుమార్, స్థానిక ఏమార్వో దశరథ్ లు విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజల భద్రతకు చేసిన విశేష సేవలకు గాను జిల్లా స్థాయి ప్రశంసలు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా, జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి చేతుల మీదుగా అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో, చట్టసువ్యవస్థ నిర్వహణలో, ప్రజలకు సకాలంలో సేవలు అందించడంలో జహీరాబాద్ టౌన్ పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల పాత్ర ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ప్రభుత్వ విధులను అంకితభావంతో నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన అధికారులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించడం గర్వకారణమని తెలిపారు. ఈ విధమైన ప్రశంసలు అధికారుల్లో మరింత బాధ్యతాభావం, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పిన అధికారులకు జిల్లా యంత్రాంగం అందించిన ఈ గౌరవం, ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నాగల్గిద్ద మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సుధాకర్ సంగారెడ్డి జిల్లా బెస్ట్ టెక్నికల్ అసిస్టెంట్ అవార్డును బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అందజేశారు. కాగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ కంటి డాక్టర్ గా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు లక్ష్మీనారాయణ అవార్డు అందుకున్నారు.

## రంజోల్‌లో సీసీటీవీ వర్కర్ ఆత్మహత్య ఘటన

**- కుతుబుల్లాపూర్, మేడ్చల్ జిల్లా నివాసి మంగల్గి బక్కారెడ్డిగా గుర్తింపు...**

**- మూడు రోజుల క్రితమే రంజోల్‌లోని బంధువుల వద్దకు చేరుకున్న మృతుడు...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 26:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంజోల్ గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుతుబుల్లాపూర్, మేడ్చల్ జిల్లా నివాసి అయిన మంగల్గి బక్కారెడ్డి (40), తండ్రి భీమ్ రెడ్డి, వృత్తిరీత్యా సీసీటీవీ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. గత మూడు రోజుల క్రితం తన బంధువు నాగారం మోహన్ రెడ్డి వద్దకు రంజోల్ గ్రామానికి వచ్చిన బక్కారెడ్డి, సోమవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్తున్నానని చెప్పి వెళ్లాడు. అయితే అతడు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన బంధువులు రంజోల్ గ్రామంలో గాలింపు చర్యలు చేపట్టారు. వెతుకులాటలో భాగంగా రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక భాగంలో ఉన్న మామిడి చెట్టుకు క్యాట్ సిక్స్ కేబుల్‌తో ఉరివేసుకుని మృతి చెందిన స్థితిలో బక్కారెడ్డిని గుర్తించారు. సమాచారం అందుకున్న జహీరాబాద్ రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. ప్రాథమిక విచారణలో మృతుడికి స్వంత ఆస్తులు లేకపోవడం, ఇంకా వివాహం జరగకపోవడం వల్ల జీవితం పట్ల విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై మృతుడి అన్న మంగల్గి జగన్నాథ్ రెడ్డి (వయస్సు: 40, వృత్తి: డ్రైవర్, నివాసం: శ్రీరామ్‌నగర్ కాలనీ, జగదీర్ గుట్ట, హైదరాబాద్) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 26 :**

సంగారెడ్డి జిల్లా :- గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త భావుగి హనుమాన్లుకు ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం పట్టణంలోని తహసిల్ గ్రౌండ్లో శాలువా,మెమెంటోతో సన్మానించారు. తను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రత్యేకంగా సన్మానించినందుకు ఎంతో సంతోషంగా ఉన్నదని హనుమాన్లు సెట్ అన్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com